అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



1 వరంగల్ హనుమకొండ | జయశంకర్ భూపాలపల్లి జనగామ, హబూబాబాద్ ములుగు

బుధవారం 04.01.2023





ముగిసిన దేహదారుఢ్య పరీక్షలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

గత డిసెంబర్ 8వ తేదీ నుండి హన్మకొండలోని కెయు మైదానంలో జరుగుతున్న పోలీస్ కానిస్టేబుళ్ళ, సబ్ ఇన్స్పెక్టర్ల నియామకాలకు సంబంధించిన దేహదారుఢ్య పరీక్షలు మంగళవారం ముగిసాయి. 22 రోజులపాటు ఈ పరీక్షలను నిర్వహించారు. 24 వేల 612 మంది అభ్యర్థులకు అధికారులు హాల్ టికెట్‌లను జారీ చేశారు. ఈ దేహదారుఢ్య పరీక్షలకు 21 వేల 585 మంది (88 శాతం) అభ్యర్థులు హాజరయ్యారు. 12 వేల 387 మంది (57.3 శాతం) అభ్యర్థులు తుది రాత పరీక్షకు అర్హత సాధించారు. ఇందులో 4వేల784మంది మహిళా అభ్యర్థులకు హాల్ టికెట్లను జారీ చేశారు. 4 వేల 458 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరు కాగా, ఇందులో 3 వేల 283 మందికిపైగా అభ్యరుథలు మహిళలు కావడం గమనార్హం. ఉదయం 5.00 గంటల నుండి ప్రారంభమైన ఈ పరీక్షల్లో అభ్యర్థుల ధృవ పత్రాలను పరిశీలన నిమిత్తం బయో మెట్రిక్ ద్వారా అభ్యర్థులను నిర్ధారించారు. అనంతరం అభ్యర్థులకు 1600 మీటర్ల పరుగు పోటీని నిర్వహించారు. ఈ పోటీలో నియామక మండలి నిర్దేశజంచిన సమయంలో పరుగును పూర్తి చేసిన అభ్యర్థులకు ఎత్తు, లాంగ్ జంప్, షాట్‌పుట్ పోటీలు నిర్వహించారు.

అధికారులకు కృతజ్ఞతలు : సీపీ ఏవీ రంగనాథ్

దేహదారుఢ్య పరీక్షలను విజయవంతం చేసిన అధికారులు, సిబ్బందికి వరంగల్ పోలీసు కమిషనర్ ఎ.వి. రంగనాథ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరీక్షలు విజయవంతం కావడంలో కీలకంగా నిలచిన అదనపు డిసిపి వైభవ్ గైక్వాడ్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపిలు వైభవ్ గైక్వాడ్, సంజీవ్, సురేష్, ఏఓ రామకృష్ణులు, ఎసిపిలు, ఆర్ఐలు, ఇన్స్పెక్టర్లు, డాక్టర్లు, పిఇటిలు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో...
మస్తుగ తాగింద్రు..

- రూ.20 కోట్ల వ్యాపారం

నవతెలంగాణ - వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో నూతన సంవత్సర వేడుకలలో మద్యం ప్రియులు రూ.20.20 కోట్ల మద్యం తాగారు. ఎక్సైజ్ శాఖకు సంబంధించి ఉమ్మడి వరంగల్ జిల్లాలో 5 జిల్లాలున్నాయి. గత ఏడాది నవంబర్‌లో మద్యం షాపులకు టెండర్లు ఖరారు చేసిన విషయం విదితమే. దీంతో ఆ దుకాణదారుల వ్యాపారం గత ఏడాది డిసెంబర్ నుండే ప్రారంభమైంది. వ్యాపారం తొలిదశ కావడంతో భారీగా సరుకును వ్యాపారులు కొనుగోలు చేశారు. గత ఏడాది డిసెంబర్ 31న రూ.25.09 కోట్ల సరుకును వ్యాపారులు కొనుగోలు చేయగా, ఈ ఏడాది రూ.20.20 కోట్ల సరుకును కొనుగోలు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఐదు జిల్లాల్లో మద్యం వ్యాపారాన్ని పరిశీలిస్తే గత ఏడాది డిసెంబర్ 31 కంటే 2022 డిసెంబర్ 31న మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో మాత్రమే మద్యం అధికంగా అమ్ముడుపోయింది. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగామ జిల్లాల్లో గత డిసెంబర్ 31తో పోలిస్తే ఈసారి తక్కువ అమ్మకాలు జరిగాయి.

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఈసారి ఉమ్మడి వరంగల్ జిల్లాలో రూ.20.20 కోట్ల మద్యం వ్యాపారం జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్సైజ్ శాఖకు సంబంధించి 5 జిల్లాలున్నాయి. ఈ ఐదు జిల్లాలను పరిశీలిస్తే ఈసారి గత నూతన సంవత్సర వేడుకల కంటే 2022 డిసెంబర్ 31న మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల్లో మద్యం అమ్మకాలు అధికంగా జరిగాయి. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగామ జిల్లాల్లో మద్యం అమ్మకాలు తగ్గినట్లు కనిపిస్తుంది. 2021 డిసెంబర్ 31, 2022 డిసెంబర్ 31న తీసుకున్న మద్యం సరుకు వివరాలను పరిశీలిస్తే అమ్మకాలు ఏ విధంగా జరిగాయో అర్థం చేసుకోవచ్చు. 2021 డిసెంబర్ 31న ఈ ఐదు జిల్లాల్లో రూ.25.09 కోట్ల మద్యం సరుకును వ్యాపారులు డిపోల నుండి కొనుగోలు చేసి విక్రయించారు. 2022 డిసెంబర్ 31న ఈ ఐదు జిల్లాల్లో రూ.20.20 కోట్ల మద్యాన్ని డిపోల నుండి వ్యాపారులు కొనుగోలు చేసి విక్రయించారు. గత డిసెంబర్ 31తో పోలిస్తే ఇప్పుడు రూ.4.89 కోట్ల అమ్మకాలు తగ్గినట్లు కనిపిస్తుంది. కాని మద్యం వ్యాపారానికి 2021 నవంబర్‌లో లైసెన్స్‌లు ఇవ్వగా, వ్యాపారాన్ని వ్యాపారులు డిసెంబర్ నుండే ప్రారంభించారు. వ్యాపారం ప్రారంభంలో వ్యాపారులు పెద్ద ఎత్తున సరుకును కొనుగోలు చేశారు. ఈ తేడా స్పష్టంగా కనిపిస్తుందని ఎక్సైజ్ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

జిల్లా	2021			2022		
	ఐఎంఎల్	బీర్లు	విలువ(కోట్లలో)	ఐఎంఎల్	బీర్లు	విలువ
వరంగల్ అర్బన్	9,122	9,124	10.27	6140	4466	7.13
వరంగల్ రూరల్	4601	3921	4.15	3165	3549	3.30
జనగామ	5891	6081	6.15	4438	2123	4.44
మహబాద్	1700	2540	1.74	1948	4077	2.34
భూపాపల్లి	2961	3282	2.77	2174	5401	2.97
మొత్తం	24277	24948	25.09	17865	19616	20.20

మహబూబాబాద్, భూపాలపల్లిలో మద్యం అమ్మకాల్లో పెరుగుదల



ఉమ్మడి వరంగల్ జిల్లాలో మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల్లో 2022 డిసెంబర్ 31న మద్యం అమ్మకాలు పెరిగాయి. మహబూబాబాద్ జిల్లాలో రూ.2.34 కోట్ల వ్యాపారం జరిగింది. భూపాలపల్లిలో రూ.2.87 కోట్ల మేరకు వ్యాపారం జరిగింది. 2021 డిసెంబర్ 31న మహబూబాబాద్‌లో రూ.1.74 కోట్లు, భూపాలపల్లిలో రూ.2.77 కోట్ల వ్యాపారం జరిగింది. 2021 డిసెంబర్ 31న వరంగల్ అర్బన్ జిల్లాలో 10.27 కోట్ల వ్యాపారం జరగ్గా, వరంగల్ రూరల్ జిల్లాలో రూ.4.15 కోట్లు, జనగామ జిల్లాలో 6.15 కోట్ల వ్యాపారం జరిగింది. 2022 డిసెంబర్ 31న వరంగల్ అర్బన్‌లో 7.13 కోట్లు, వరంగల్ రూరల్ జిల్లాలో 3.30 కోట్లు, జనగామ జిల్లాలో రూ.4.44 కోట్ల మద్యం అమ్మకాలు జరగడం గమనార్హం.



సమాజానికి ఉపయోగపరంగా విద్యార్థులను తయారు చేయాలి : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ - ములుగు

సమాజానికి ఉపయోగకరంగా విద్యార్థులను తయారు చేయాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్థాయి విద్యార్థుల కోసం ప్రారంభించిన తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ములుగు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి కృత్యమేళాను మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు, ఉపాధ్యాయుల బోధన సులభతరం చేయడంలో బోధనోపకరణాలు ఉపయోగపడతాయన్నారు. నేర్చుకున్న అంశంను విద్యార్థి భావి జీవితంలో అన్వయించుకోవాలన్నారు. అనంతరం ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని వివిధ పాఠశాలల నుండి 270 రకాల టీఎల్ఎం ప్రదర్శనలు పాల్గొన్నట్టు తెలిపారు. అనంతరం ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ మాట్లాడుతూ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరి పై ఉందన్నారు. అనంతరం డీఈఓ జి పాణిని మాట్లాడుతూ.. కత్యమేళాను ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేసినందుకు అభినందించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమ ఉద్దేశం, ఫలితం విద్యార్థులకు చేరేలా చూడాలని సూచించారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, డిసిఇబి కార్యదర్శి విజయమ్మ మాట్లాడుతూ... జిల్లా స్థాయికి ఎంపిక కాబడిన ఉపాధ్యాయులు వారి టిఎల్ఎంతో 6న జిల్లా స్థాయి కృత్యమేళాలో పాల్గొనాలని సూచించారు. సర్పంచ్ బండారు నిర్మల హరినాథం పాల్గొని మండల కృత్యమేల విజేతలను ప్రకటించి జ్ఞాపికలు అందజేశారు. జిల్లా విద్యాశాఖ జెండర్ కోఆర్డినేటర్ రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమేష్, తిరుపతి, వీరేందర్, సూర్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు కాలా, అంగోతు రాజు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కందాల రామయ్య, వెంకటాపూర్ మండలం నుండి న్యాయనిర్ణేతలు షర్మిల, వేణు, వెంకటేష్, పూర్ణిమ, శ్రీనివాస్, రజిత, ప్రవీణ్, చందర్ ఎస్ఎంసి ఛైర్మన్ సావిత్రి పాల్గొన్నారు.

మంత్రి 'ఎర్రబెల్లి'కి నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివ్వాస రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ తాటికొండ రాజయ్య, గండ్ర వెంకటరమణారెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి, వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ వాసుదేవరెడ్డి, టిజీవో అధ్యక్షురాలు మమత, ఎంపిడిఓల సంఘం ప్రతినిధులు పుష్పగుచ్చాలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఈ మేరకు హైద్రాబాద్‌లోని మంత్రి నివాసంలో వీరు కలిశారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి సందీప్ సుల్తానియా, స్త్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ విద్యాసాగర్‌రెడ్డిలు మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ములుగు గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ ఎమ్మెల్యేల పరిధిలోని తన శాఖ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, ఏమైనా ఇబ్బందులుంటే నా దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరిస్తానన్నారు. టిజీవోల క్యాలెండర్, డైరీ-2023ని,



ఎంపిడిఓల డైరీని మంత్రి ఆవిష్కరించారు. ములుగులో మరిన్ని గ్రామపంచాయతీ భవనాలు మంజూరు చేయాలని కోరడంతో సిఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తానన్నారు.



కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ-మంగపేట

ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కెసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. మంగళవారం రెవెన్యూ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ శ్రీనివాసు అధ్యక్షతన 33మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.33లక్షల3వేల 828 విలువైన కళ్యా ణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ పది సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పాలన సాగించిన ప్రభు త్వాలు ప్రజలకు ఏమి చేసిందో ప్రస్తుతం కేసీఆర్ పాలనలో ఏం జరిగిందో ప్రజలు ఆలోచించి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆశీర్వదించాలన్నారు. గతంలో పాలించిన ప్రభుత్వాలు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, రైతుబంధు, రైతుబీమా, ఉచిత విధ్యుత్, రుణమాఫీ వంటి పథకాలను ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. ప్రజా సంక్షేమపాలన సాగిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలిపించాలని కోరారు. జడ్పీ కోఆప్షన్ మెంబర్ వలియాబీ, సొసైటీ చైర్మన్ తోట రమేష్, మండల స్పెషల్ ఆఫీసర్ తుల రవి, ఎంపీడీఓ శ్రీధర్, డిప్యూటీ తహసీల్దార్ జె.మల్లేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్లు నర్రా శ్రీధర్, శిద్దంశెట్టి లక్ష్మణ్ రావు, అచ్చ సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పత్రికలు పనిచేయాలి

- పరిశోధనాత్మక కథనాలు రాయాలి
- జిల్లా ఎస్పీ జె సురేందర్ రెడ్డి
- నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్-2023 ఆవిష్కరణ







నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పత్రికలు పని చేయాలని, పరిశోధనాత్మక కథనాలు రాయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జె. సురేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ జె.సురేందర్ రెడ్డి, జిల్లా అదనపు ఎస్పీ వి. శ్రీనివాసులు, భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో డిఎస్పి ఏ. రాములు వేరువేరుగా ప్రముఖ దినపత్రిక నవతెలంగాణ 2023 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జె. సురేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజల సమస్యలు అధికారుల దష్టికి తీసుక వచ్చి ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నవతెలంగాణ ముందు వరుసలో ఉంటుందని కొనియాడారు. కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని,నవతెలంగాణ పత్రిక ప్రజల మన్ననలు పొందుతూ, మరింత అభివద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎస్సై స్వప్న కుమారి, నవ తెలంగాణ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్ కుమార్, అనన్ టూర్స్ నిర్వహకులు పుల్ల సజన్, లతోపాటు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతి వైద్యాధికారి అటెండెన్స్ వేయాలి

ఐటీడీఏ పీవో అంకిత్

నవతెలంగాణ - ములుగు

ప్రతి ఒక్క వైద్యాధికారి ములుగు వెలుగు ఆప్ లో తమ యొక్క అటెండెన్స్ వేయాలని ఐటీడీఏ పీఓ అంకిత్ ఆదేశించారు. జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో వైద్యాధికారులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇచపమాట్లాడుతూ జిల్లాకు వచ్చిన నూతన వైద్యాధికారులందరూ ఉన్నత సేవలందించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. సమయపాలన పాటించాలన్నారు. అత్యవసర మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అవసరమైతే రీ ఏజెంట్స్ సమకూర్చుకోవాలని తెలిపారు. రెండవసారి చేపట్టనున్న ఈ హెల్త్ ప్రొఫైల్ కు ఉన్నతమైన సేవలు అందించాలని కోరారు. అనంతరయి డెంగు, మలేరియా కేసులు జిల్లాలోని పరిస్థితి గురించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్యని అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్ వైద్యాధికారులను ఉద్దేశించి జిల్లాలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెంచాలన్నారు. నూతనంగా అపాయింట్మెంట్ అయినా వైద్యాధికారులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది డెమో తిరుపతయ్య, హెచ్ ఈ సంపత్, భాస్కర్, హెల్త్ సూపర్వైజర్ వెంకట్ పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-చిట్యాల

స్వరాష్ట్రంలో ప్రజల అభివృద్ధికి ఎన్నో ఆశలతో బీఆర్ఎస్‌ను గద్దెనెక్కిస్తే పేద ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచడంలో పూర్తిగా విఫలమైందని, రానున్న రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని టీపీసీసీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఒక్కరోజు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యఅతిథిగా గండ్ర సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. తామే ఇండ్లు నిర్మిస్తామని చెప్పి, మళ్లీ స్థలం ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తామని చెప్పి మాట మార్చి రూ. 3లక్షలు మంజూరు చేస్తామని చెప్పడం సరికాదన్నారు. ప్రజలపై అధిక భారం మోపుతూ కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాస్తున్నాయని విమర్శించారు. నియోజకవర్గంలో ఇల్లులేని పేదలు సుమారు 27వేలమంది ఉంటే 2700 ఇండ్లు కూడా కట్టించలేదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఇందుకు సమాధానం చెప్పాలన్నారు. తక్షణమే ఇండ్లు నిర్మించివ్వాలన్నారు. లేదటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లా నియోజకవర్గ కో ఆర్డినేటర్ మార్క విజయ్, ఎస్‌సి సెల్ స్టేట్ కన్వీనర్ దబ్బెట రమేష్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, చిట్యాల మాజీ జడ్పీటీసీ సభ్యులు ఓరం సమ్మయ్య, జిల్లా నాయకులు మోకిరాల మధువంశీ కృష్ణ, దూడపాక శంకర్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్, ఎంపిటిసి దబ్బెట అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నం చేసిన యువకుడు మృతి

నవతెలంగాణ-చిట్యాల

పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్యాయత్నం చేసుకోగా చికిత్సపొందుతూ మృతిచెందిన సంఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన గంగాధరి రాజు గతేడాదిగా హనుమకొండలోని ఒక అపార్ట్మెంట్లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. చాలీచాలని జీతంతో మనస్థాపానికి గురై గత నెల 25న పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎంకు తరలించగా ఎనిమిది రోజులుగా చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. స్థానిక ప్రజా ప్రతినిధులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ-హెల్త్ ప్రొఫైల్ రీ సర్వే చేయాలి : స్పెషల్ ఆఫీసర్ తుల రవి

- వైద్య, పంచాయతీరాజ్, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో రివ్యూ



నవతెలంగాణ-మంగపేట

మండలంలో జరిపిన ఈ-హెల్త్ ప్రొఫైల్ సర్వేలో మండలంలో 60 శాతం ప్రజలకు షుగర్, బీపీ ఉన్నట్లు నివేదికలు రావడంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య సంచాలకుల ఆదేశాలతో ఆ సర్వేను రీసర్వే చేసి ఈ నెల 15 వరకు నివేధిక అందజేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ తుల రవి అన్నారు. మంగళవారం మండల పరిషత్ క్యాలయంలో వైద్య, పంచాయతీ రాజ్, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ-హెల్త్ ప్రొఫైల్ సర్వేలో ములుగు జిల్లాలోని మంగపేట మండలంలో చేసిన సర్వేలో మండల వాసులకు 60 శాతం షుగర్, బీపీ ఉన్నట్లు నివేధికలు వచ్చాయని దీనిని పరిశీలించిన రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ కమీషనరేట్ మండలంలోని 60 శాతం మందికి షుగర్, బీపీ ఉండడాన్ని తీవ్రంగా పరిగణించి నిర్ఘంతపోయిందని ఆయన తెలిపారు. ఈ-హెల్త్ ప్రొఫైల్ సర్వేలో తప్పులు జరిగినట్లు భావించి మండలంలో మళ్లీ రీ సర్వే చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సంచాల కులు జిల్లా కలెక్టర్ ను ఆదేశించడంతో ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన రివ్యూలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని రి సర్వే చేయాలని ఆదేశించడంతో ఈ రివ్యూ ఏర్పాటు చేసినట్లు తుల రవి తెలిపారు. రీ సర్వే కోసం పంచాయతీరాజ్, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందిని ఉపయోగించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రీ సర్వే త్వరితగతిన చేపట్టాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. సమావేశంలో ఎంపీడీఓ కర్నాటి శ్రీధర్, వైద్యులు యమున, నిఖిల్ పాల్గొన్నారు.



కాళేశ్వరం పీహెచ్‌సీ వైద్యాధికారినిగా బాధ్యతలు స్వీకరించిన సుస్మిత

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన వైద్యాధికారినిగా డాక్టర్ సుస్మిత మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆమెకు పుష్పగుచ్చమిచ్చి ఆహ్వానం పలికారు. అనంతరం డాక్టర్ సుస్మిత మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ఏ స్వామి, స్టాఫ్ నర్స్ బి కీర్తి ,హెల్త్ అసిస్టెంట్ ఏ రాజా రమణయ్య ,ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

మెస్, కాస్మొటిక్ చార్జీలు, స్కాలర్‌షిప్స్ పెంచాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి కిరణ్



నవతెలంగాణ-భూపాలపల్లి

పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మొటిక్ చార్జీలతోపాటు స్కాలర్‌షిప్స్ పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దామెర కిరణ్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో డీఎస్‌డీఓ సునితను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ 2017 సంవత్సరం నుండి ఇప్పటి వరకు గడిచిన ఆరు సంవత్సరాల కాలంలో నిత్యవసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు మెస్ కాస్మొటిక్ చార్జీలు పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామంటూ గొప్పలు చెప్పుకునే ప్రభుత్వాలు రూ.35 తో మూడు పూటల నాసిరకం భోజనం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు పౌష్టికాహారం అందక అర్ధాకలితో అలమటిస్తూ విద్యను అభ్యసిస్తున్నారని వాపోయారు. జిల్లాలోని వసతి గృహంలో విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందించట్లేదని ఆరోపించారు. మెస్, కాస్మొటిక్ చార్జీలతోపాటు స్కాలర్‌షిప్స్ పెంచకుంటే సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విష్ణు, మనోజ్ ,వరుణ్ తేజ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



బుధవారం 04.01.2023





మెస్ కాస్మొటిక్ చార్జీలు పెంచాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ- కాటారం

2017 నుండి నేటి వరకు సుమారుగా 6 సంవత్సరాల నుండి నిత్యవసరాల వస్తువు ధరలు పెరిగిపోతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇస్తున్న మెస్ కాస్మోటిక్, స్కాలర్షిప్ పెంచడం లేదని, వెంటనే పెంచాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బొడ్డు స్మరన్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో రాస్తారోకో చేపట్టి ఆయన మాట్లాడారు. ఒక్కో విద్యార్థికి రూ.35తో మూడు పూటల భోజనం ఎలా పెడతారని అన్నారు. బస్ పాస్ ఛార్జీలు పెంచుతున్న ప్రభుత్వానికి మెస్ చార్జీలు పెంచడంలో నిర్లక్ష్యమెందుకని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మొటిక్ ఛార్జీలు పెంచకుంటే సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. నాయకులు మండల అధ్యక్షులు బొడ్డు కిషోర్, రాజు , కార్తిక్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మహాదేవపూర్

పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. మంగళవారం హాస్టల్ విద్యార్థులతో కలిసి మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద రాస్తా రోకో చేపట్టారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. నాయకులు మండల మోహన్, రాజు, కార్తిక్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.



బెదిరింపులకు గురిచేయడం అప్రజాస్వామికం

- ప్రజా సంఘాల నాయకులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

రైతుల సమస్యలపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నిరంతరం 12 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న రైతు స్వరాజ్య వేదికను బీఆర్ఎస్ నాయకుడు, రైతుబంధు సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి బెదిరింపులకు గురి చేయడం అప్రజాస్వామికమని కాటారం సబ్ డివిజన్ ప్రజా సంఘాల నాయకులు పీక కిరణ్, అక్కల బాపుయాదవ్, గడ్డం లచ్చన్న, ఎడ్ల రాములు,గడ్డం సమరాజు,వేల్పుల నారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించకుండా 80శాతం రైతు ఆత్మహత్యలకు కారణం అవుతున్నదని అన్నారు. లెక్కల్లో రైతు ఆత్మహత్యలను నమోదు చేయడం లేదని తెలిసిందన్నారు. జీవో 294 అమలు చేయకుండా, బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వకుండా చోద్యం చూస్తున్నదని అన్నారు. కేంద్రం ఎంఎస్‌పీ మూడు వ్యవసాయ చట్టాలు తెచ్చి నష్టం చేసినప్పుడు వాటిని వ్యతిరేకించి పోరాడింది స్వరాజ్య వెదికేన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి తన వైఖరిని విడనాడాలన్నారు.



'రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి'

నవతెలంగాణ-కాటారం

చేసిన పనులకు బిల్లులు రాక ఆత్మహత్య చేసుకున్న కాటారం మండలం చిదినెపల్లి ఉపసర్పంచ్ బాలినేని తిరుపతి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తీగల ప్రదీప్ గౌడ్ అన్నారు. మంగళవారం బాధిత కుటుంబాన్ని వారు పరామర్శించి మాట్లాడారు. బంగారు తెలంగాణలో సర్పంచులు చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు విడుదల చేయలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. అధికార పార్టీకి చెందిన సర్పంచ్, ఉపసర్పంచ్ అనేకసార్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన బిల్లులు రాకపోవడంతో మనస్థాపానికి గురై తిరుపతి ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. 9 నెలల క్రితమే అతని భార్య సరిత ఆత్మహత్య చేసుకుందన్నారు. వారి మరణానికి కారణమైన రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దించే సమయం ఆసన్నమైందన్నారు. ఎంఎస్‌పి జిల్లా ఇన్‌చార్జి అంబాల చంద్రమౌళి, జిల్లా కన్వీనర్ గట్ల రాజన్న, కోఆర్డినేటర్ బొల్లి బాబు నోముల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు



అపరిచితుల సమాచారమివ్వాలి : ఎస్సై

నవతెలంగాణ-పలిమెల

కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా మండలంలోని అప్పాజిపేట గ్రామంలో ఎస్సై అరుణ్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ... అనుమానిత వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వొద్దని, అపరిచితులు ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. వ్యక్తిగత సమాచారం అపరిచితులతో పంచుకోవద్దని తెలిపారు. పిల్లలను ఉన్నతంగా చదివించాలని వారికి మంచి భవిష్యత్తును కలిగించాలని కోరారు. అనంతరం పిల్లలకు బిస్కెట్లు స్వీట్లను పంచిపెట్టారు. ఎస్సై వెంట సీఆర్పీఎఫ్ సిబ్బంది ఉన్నారు.



మండల వ్యవసాయ అధికారి తనిఖీ

నవతెలంగాణ-పలిమెల

ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో రైతులకు అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్నారని సమాచారం మేరకు మండల వ్యవసాయ అధికారి. ప్రభావతి మంగళవారం తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా ఎరువుల దుకాణాల్లోని రికార్డులు స్టాకు వివరాలను తనిఖీ చేశారు. స్టాకు వివరాలను ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని, రైతులు ఎరువు బస్తాలు కొన్నపుడు వారికి తప్పకుండా రశీదు ఇవ్వాలని సూచించారు.

యథేచ్ఛగా చెరువు మట్టి దందా... !

- చోద్యం చూస్తున్న రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని మల్లారం, ఆన్‌సాన్‌పల్లి, నాచారం, తాడిచెర్ల, తాడ్వాయి గ్రామాల్లో ఇప్పటికే పలు చెరువులు కబ్జాలకు గురయ్యాయి. కాగా గ్రామాల్లో రోడ్ల నిర్మాణాల కోసం చెరువు మట్టిని యథేచ్ఛగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా మైనింగ్,రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవట్లేదని పలువురు ఆరోపిస్తున్నారు. మల్లారం గ్రామపంచాయతీ పరిధి డబ్బగట్టు రెవెన్యూ శివారు చిన్న చెరువు నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్నారని ఆయకట్టు రైతులు పేర్కొంటున్నారు. పెద్దపల్లి జిల్లా చిన్న ఓదెల మానేరుపై మల్లారం మానేరు ఒడ్డు వరకు ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో రూ.14.50కోట్లతో చెక్ డ్యామ్ నిర్మాణం రెండు సంవత్సరాలుగా నత్తనడకన సాగుతోంది. కాగా అధికారుల పర్యవేక్షణ లోపంతో గుత్తేదారు చెక్ డ్యామ్ పనులు తూతుమంత్రంగా చేయడంతో ఇప్పటికే రెండు సార్లు మానేరు ప్రవాహానికి ధ్వంసం అయింది. చెక్ పక్కనున్న రైతుల పొలాలు సైతం కోతకు గురయ్యాయి. కోతకు గురైన పొలాలు, చెక్ డ్యామ్ నిర్మాణం కోసం రహదారి వేయడానికి చెరువు నుంచి అక్రమ దారి ఏర్పాటు చేసుకొని చెరువు మట్టిని యథేచ్ఛగా తరలిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. అడ్డూ అదుపు లేకుండా తవ్వకాలు చేపట్టడంతో మత్స్యకారులు, పశువులు చెరువు గోతుల్లో పడి ప్రాణాలు కోల్పోతున్న సంఘటలు కోకొల్లలు ఉన్నాయి. కాగా చెక్ డ్యామ్ గుత్తేదారు చెరువులో అక్రమంగా దారి వేసి ఫారెస్ట్‌వారి అనుమతులు లేకుండానే మట్టి దందా సాగించడం గమనార్హం.





టిప్పర్లు వెళ్తే చర్యలు తప్పవు

బి శ్రీనివాస్ రెడ్డి, తాడిచెర్ల సెక్షన్ అధికారి

ఫారెస్ట్ లో నుంచి లారీలు, టిప్పర్లు,ట్రాక్టర్లు వెళ్ళితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం. గతంలో ఇలా అక్రమంగా వెళ్ళితే ఇదే గుత్తేదారు వాహనాలపై రూ.2.40 లక్షల జరిమానా విధించి శాఖ పరమైన చర్యలు చేపట్టాము.

మట్టి తవ్వకాలకు అనుమతులు లేవు...

ఇరిగేషన్ జేఈ

మల్లారం చిన్న చెరువు నుంచి మట్టి తవ్వకాల కోసం ఎలాంటి అనుమతులు లేవు. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి వాహనాలు సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తాం.

సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-భూపాలపల్లి

సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకోవాలని కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్ జి.జయ వసంత లక్ష్మి అన్నారు. మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 192వ జయంతిని ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయ వసంతలక్ష్మి మాట్లాడుతూ ... పూలే దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని, దేశంలోనే మొట్టమొదటి మహిళా పాఠశాలను ప్రారంభించిన ఘనత సావిత్రికే దక్కిందని కొనియాడారు. నాటి సమాజం ఆడపిల్లలకు చదువును దూరం చేసే క్రమంలో సావిత్రి ముందుండి వేలాది మహిళలకు చదువు చెప్పి చైతన్యవంతం చేసిందని తెలిపారు. తన భర్త జ్యోతిరావు పూలే సహాయంతో అనేక పాఠశాలలు ప్రారంభించి మహిళలకు అక్షరాలను నేర్పించిందన్నారు. అనేక సేవా కార్యక్రమంలో ముందుండి సేవ చేస్తూ వీరమరణం పొందిన త్యాగమూర్తి అని కొనియాడారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోత్కు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మహారాష్ట్ర రాష్ట్రంలోని సతారా జిల్లాలోని నైగాన్ గ్రామంలో జనవరి 3, 1831 సంవత్సరంలో సావిత్రిబాయి పూలే జన్మించింది అన్నారు. సావిత్రిబాయి పూలే చేసిన కృషికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇవ్వాలని, తన జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరిపించాలని కోరారు. బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు నేరెళ్ల జోసెఫ్, జడల రాజేశ్వరి, పోతుల పవన్, సూరం రాజు, బోల్లపల్లి తిరుపతి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గొర్లవేడు పాఠశాలలో...

సావిత్రిబాయి పూలే 192 జయంతిని భూపాలపల్లి మండలంలోని గొర్లవేడు ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు పసుల శ్రావణ్‌కుమార్ మాట్లాడారు. అగ్రవర్ణ ఆధిపత్యానికి, స్త్రీల అణచివేత, పురుషాధిపత్య సమాజానికి వ్యతిరేకంగా సావిత్రిబాయి పూలే అనేక ఉద్యమాలు చేపట్టిందని గుర్తు చేశారు.స్కూల్ అసిస్టెంట్ కందుకూరి దేవదాసు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన భర్త సహకారంతో మొట్టమొదటి బాలికల పాఠశాల ప్రారంభించి పేద దళిత వర్గాల ప్రజలకు విద్యను అందించేందుకు కృషి చేసిందన్నారు. బాల్య వివాహాల నిరోధనకు, మూఢాచారాలకు వ్యతిరేకంగా వితంతు వివాహాలు జరిపించుటకు, సతీసహగమనం నిర్మూలించడం కోసం పాటుపడిందన్నారు. ఉపాధ్యాయులు బి. వెంకటేశ్వర్లు, షబానా అంజుం, కే రమేష్ ,జి.విజయ, కె నవనీత్ కుమార్, ఏ. జయ ప్రకాష్ ,కే. శంకర్రావు , పి శంకర్రావు ,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎమ్మార్పీఎస్ పార్టీల ఆధ్వర్యం, గ్రామాల్లోని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో, జూనియర్ కళాశాల, ఎడ్లపల్లి మోడల్ పాఠశాల, మల్లారం కస్తూర్బా ఆశ్రమ పాఠశాలల్లో సావిత్రిబాయి పూలే 192వ జయంతిని ఘనంగా నిర్వహించి, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప మొండయ్య, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, బండి స్వామి, చెంద్రయ్య,అంజయ్య, బీఆర్ఎస్ నాయకుడు కందుగుల రఘుపతి, కాపురం రైతు సమితి అధ్యక్షుడు బండి సుధాకర్, ఎమ్మార్పీఎస్ నాయకుడు నరేశ్ పాల్గొన్నారు.

పూలే ను ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాల

విద్య వ్యాప్తికి కృషిచేసిన సావిత్రిబాయి పూలేను యువత ఆదర్శంగా తీసుకోవాలని జడ్పీటిసి సాగర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఏవైఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్ల మల్లయ్య ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు బొడ్డు ప్రభాకర్ అధ్యక్షతన సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. జడ్పీటిసి గొర్రె సాగర్ పాల్గొని మాట్లాడారు. ఇన్‌చార్జి సర్పంచ్ ఆకుల రవీందర్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్నే యుగేందర్, మండల అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కిరణ్, నర్సింహ రాములు, రాజేందర్, రమేష్ పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో

నవతెలంగాణ-కాటారం







సావిత్రిబాయి పూలే జయంతిని కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరి రమేష్ మాట్లాడుతూ ఆడపిల్లలు చదువు ద్వారా మాత్రమే ఉన్నత స్థాయిలో ఉండగలని ఆకాంక్షించి ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని అన్నారు. మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ సమ్మయ్య, టిపిసిసి మహిళా కార్యదర్శి ఆంగోతు సుగుణ, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, సర్పంచ్ అజ్మీర రఘురాం నాయక్, వెంకటస్వామి, రమేష్ రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పూలే స్ఫూర్తితో అధ్యయనం చేయాలి

సావిత్రిబాయి పూలే జయంతిని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్యార్థులు యువకులు సమాజాన్ని మహనీయుల చరిత్రలను అధ్యయనం చేయాలనికోరారు. ప్రభుత్వాలు మహిళల హక్కులను కాలరాస్తున్నాయన్నారు. ఉల్లంఘిస్తూ, చట్టాలను నీరుగారుస్తూ, మహిళల ప్రభుత్వాల వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని అన్నారు. సావిత్రి బాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సురేందర్ , డీవైఎఫ్ఐ నాయకులు సందీప్ భగవాన్, ఎస్ఎఫ్ఐ నాయకులు కిషోర్, స్మరణ పాల్గొన్నారు

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

నవతెలంగాణ-మహాదేవపూర్

స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సావిత్రి భాయి పులే జయంతిని మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు కట్కం అశోక్, కోట లక్ష్మి సమ్మయ్య, కుదురుపల్లి సర్పంచ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు, సీనియర్ నాయకులు లింగాల సమ్మయ్య, శివరాజు, యూత్ నాయకులు కడర్ల నాగరాజు, రాఘవేంద్ర, నయుమోద్దీన్, ఆఫీజ్, శ్రీను, పరమేష్ సోహెల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో . సావిత్రిబాయి పూల జయంతిని నిర్వహించారు. ఇన్చార్జి ప్రిన్సిపల్ సిహెచ్ ప్రసాద్, మహిళా అధ్యాపకురాలు సరిత, ఇందిర, శ్వేత, సంధ్య రమాదేవి, అధ్యాపకులు సమ్మయ్య, సదాశివ వీర్రాజు మోహన్, సదానందం, ఎన్ఎస్ఎస్ పీఓ డి రమేష్ పాల్గొన్నారు.

డీటీఎఫ్ ఆధ్వర్యంలో

మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో డీటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ బన్సోడ రాణిబాయిని డీటీఎఫ్ ఉపాధ్యాయులు సన్మానించారు. దాదాపు 40 మంది మహిళా ఉపాధ్యాయ ఉద్యోగులను సన్మానించారు. ప్రత్యేక అతిథిగా కాళేశ్వరం వైద్యాధికారి సుస్మిత హాజరై మాట్లాడారు. డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పోరెడ్డి రమణారెడ్డి, ప్రధానకార్యదర్శి ఐత తిరుపతి రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు మడ్క మధు, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సారంగపాణి, జిల్లా ఉపాధ్యక్షురాలు అల్లెం దేవేంద్ర, జోనల్ బాధ్యులు తిరుపతి, రాష్ట్ర కౌన్సెలర్ అజ్మీరా లక్షణ్‌నాయక్, ప్రధానోపాధ్యాయులు శంకరయ్య, ఆకుల అశోక్, కాంప్లెక్స్ మాణిమల, ఎస్ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

రైసింగ్‌స్టార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో...

సావిత్రిబాయి పూలే జయంతిని స్థానిక రైసింగ్ స్టార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మంజులా రెడ్డి మాట్లాడుతూ సావిత్రి బాయి పూల మహిళా ఉపాధ్యాయినులందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి కరస్పాండెంటెను సన్మానించారు.

సామాజిక హాస్పటల్ ఆవరణలో...

మహాదేవపూర్ మండల కేంద్రం లోని సామాజిక హాస్పటల్ ఆవరణలో ఎంఎస్పీ మండల ఇంచార్జీ తూటిచెర్ల దుర్గయ్య అధ్వర్యంలో సావిత్రి భాయిపూలే జయంతిని నిర్వహించారు. ముఖ్య అధితులుగా మహాదేవపూర్ ఇంటర్ కాలేజీ మహిళ లెక్చరర్ శ్వేత హజరై మాట్లాడారు. మహాదేవపూర్ సూపరింటెండెంట్ గంట చంద్రశేఖర్, ఐసిటిసిసి గాదే రమేష్, టెక్నికల్ శ్రీనివాస్, ఎంపీఓ ప్రసాద్ హాస్పిటల్ హెడ్ నర్స్ బాలమతి, దళిత నాయకులు సమ్మయ్య, నిఖిల్ పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో 'పూలే' జయంతి

నవతెలంగాణ-మంగపేట

బ్రాహ్మణపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతిని ప్రధానోపాధ్యాయుడు కల్తి శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పూలే ఉపాధ్యాయురాలుగా సంఘ సంస్కర్తగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. అనంతరం మహిళా ఉపాధ్యాయురాలు వరలక్ష్మిని సన్మానించారు. ఉపాధ్యాయులు సాంబయ్య, రాజశేఖర్, జవహర్ లాల్, బుచ్చయ్య, నాగేశ్వరరావు, క్రాంతి పాల్గొన్నారు.



బీఎస్పీ ఆధ్వర్యంలో...

నవతెలంగాణ-గోవిందరావుపేట

భారతదేశంలో మొట్టమొదటి తొలి మహిళా ఉపాధ్యాయు రాలు సావిత్రిబాయి పూలే అని డీఎస్పి మండల అధ్యక్షుడు అజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతిని డిఎస్పి మండల ఉపాధ్యక్షులు డొంకా చిన్న అధ్యక్షతన నిర్వహించారు. అజయ్ కుమార్ హాజరై మాట్లాడారు. యువత,విద్యవంతులు,మేధావులు ఉద్యోగస్తులు మహనీయుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. ప్రధానోపాధ్యాయులు రఘు రామ్, అశోక్, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ సంగి సందీప్, నాయకులు శ్రీహరి, శ్యామ్, అన్వేష్, నవీన్,సమీర్ తదితరులు పాల్గొన్నారు.



జ్ఞానజ్యోతి సావిత్రిబాయి పూలే
సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహమ్మద్

నవతెలంగాణ - ములుగు

సమాజంలో ఉన్న అసమానతలు,కుల, మత,లింగ వవక్షతను రూపుమాపడం కోసం అందరికీ విద్య అందేలా చేసిన జ్ఞానజ్యోతి సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని ములుగు, భుపాలపల్లి జిల్లా సబ్ రిజిస్ట్రార్ తస్లీమా అన్నారు.మంగళవారం వెంకటాపూర్ మండల కేంద్రంలోని మైనార్టీ జూనియర్ కళాశాలలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి లో ఆమె పాల్గొని సావిత్రి బాయి చిత్రపటానికి పూల మాల వేశారు. సావిత్రిబాయి పూలే తన జీవితాన్ని త్యాగం చేసి విద్య బోధనకు అంకితం చేశారని అన్నారు. సాంఘిక దురాచారాల నిర్మూలన కోసం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. అనంతరం గత సంవత్సరం పదో తరగతిలో 10/10 సాధించిన విద్యార్థులను శాలువాలతో సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ వందన ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

మొట్టమొదటి ఉపాధ్యాయురాలు పూలె

నవతెలంగాణ - ములుగు

ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కే రజనీలత పాల్గొని మాట్లాడారు. మహిళా సాధికారత విభాగం నుండి ఆర్ తేజోలత అకాడమీ కోఆర్డినేటర్ ఎం వెంకన్న డాక్టర్ ఎండి యాకూబ్, డాక్టర్ యుగేందర్ డాక్టర్ డీ సమ్మయ్య, డాక్టర్ జి మహేందర్, డాక్టర్ పి నాగమణి, డాక్టర్ వీఎస్ ఉమాదేవి, డాక్టర్ అనిల్ శంకర్, విజిత, రమేష్ పాల్గొన్నారు.



పోలిస్ కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యం : ఎస్పీ సరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

దివంగత పోలిస్ కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జె. సురేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల గుండెపోటుతో మరణించిన అర్మడ్ రిజర్వు హెడ్ కానిస్టేబుల్ సిరికొండ రామ్ నరసింహారావు సతీమణి లావణ్యకు మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో రూ. 60 వేల చెక్కును ఎస్పి సురేందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి దివంగత హెడ్ కానిస్టేబుల్, కుటుంబ పరిస్థితి, కుమారుల చదువు, కెరీర్ గురించి ఆరా తీసి, దివంగత పోలీసుల పిల్లలు ఉన్నతంగా ఎదగాలని ఎస్పి గారు అన్నారు. అలాగే చనిపోయిన పోలీస్ కుటుంబాలకు జిల్లా పోలీస్‌శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం ద్వారా బాధిత కుటుంబానికి రావాల్సిన అన్ని రకాల లబ్ధి త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివంగత హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు, జిల్లా పోలిస్ కార్యాలయ సూపరింటెండెంట్ సోఫియా సుల్తానా పాల్గొన్నారు.



పౌష్టికాహారం అందించాలి : ఎంపీడీఓ

నవతెలంగాణ-చిట్యాల

అంగన్‌వాడీ సెంటర్లను పరిశుభ్రంగా ఉంచాలని, మెనూ ప్రకారం పిల్లలకు, బాలింతలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఎంపీడీవో రామయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని నాలుగవ అంగన్‌వాడీ సెంటర్‌లో టీచర్ వి భాగ్యలక్ష్మి ఏర్పాటు చేసిన సెక్టార్ సమావేశంలో ఎంపీడీవో రామయ్య, సర్పంచ్ ఆకుల రవీందర్, ఎంపీటీసీ కట్కూరి పద్మ పాల్గొన్నారు. అనంతరం అంగన్వాడి సూపర్వైజర్ జి జయప్రద మాట్లాడుతూ సెక్టార్ సమావేశంలో రిపోర్ట్స్ ఎజెండా అంశాల గురించి వివరించారు అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రీ స్కూల్ కార్యక్రమాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంధ్యారాణి, అరుణ భాగ్యమ్మ, సుజాత 30మంది టీచర్స్ పాల్గొన్నారు.



టీజీఓ నూతన సంవత్సర క్యాలెండర్-2023 ఆవిష్కరణ

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ను మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జయశంకర్ జిల్లా అధ్యక్షులు కె.శ్యాములు, కార్యదర్శి పెద్ది ఆంజనేయులు, జాయింట్ సెక్రటరీ లు, వంగరి శ్రీధర్, శంకర్ సహాధ్యక్షులు సంబంధిత అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను చైర్మన్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

బీఆర్ఎస్ మండల మాజీ ఉపాధ్యక్షుడు కందుగుల రఘుపతి రూపొందించిన 2023 నూతన సంవత్సరం క్యాలెండర్ మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ మంగళవారం రాజా గృహ నివాసంలో ఆవిష్కరించారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎస్టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం టీఎస్ ఎస్టీయూ క్యాలెండర్, డైరీని ఎంఈఓ గొంది దివాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారంలో ఎస్టియు ముందుండి పోరాడుతోందని అన్నారు. ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి డైరీని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సోలం క్రిష్ణయ్య, మండల అధ్యక్షుడు సామ్సన్, ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రావు , కాంతారావు పాల్గొన్నారు

వైద్యాధికారినికి సిబ్బంది సన్మానం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన వైద్యాధి కారిగా బాధ్యతలు స్వీకరించిన నాగరాణి ,రెండవ మెడికల్ ఆఫీసర్ నవతను మంగళవారం వైద్య సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇక్కడ పని చేసిన డాక్టర్ జయపాల్ హనుమకొండ జిల్లా సిద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ కాగా ఆయన స్థానంలో మండలానికి ఇద్దరు వైద్యాధికారులు శాశ్వత పద్ధతిలో రావడం పట్ల సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటస్వామి, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఫార్మాసిస్ట్ రమేష్, స్టాఫ్ నర్సు సరిత, భాగ్య,ల్యాబ్ టెక్నిషన్ సంపూర్ణ, దేవేందర్, హెల్త్ అసిస్టెంట్ భిక్షపతి,ఆశాలు పాల్గొన్నారు.

క్రైస్తవులపై దాడులు బాధాకరం



నవతెలంగాణ-కాశిబుగ్గ

దేశంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులు బాధాకరమని మానవ హక్కులు - నేర నిరోధక సంఘం జాతీయ చైర్మన్ బోడ రాకేష్ నాయక్ అన్నారు. క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు నిరసనగా మంగళవారం సంఘం ఆధ్వర్యంలో వరంగల్ వ్యవసాయ మార్కెట్ వద్ద నిరసన తెలియజేశారు. ఈసందర్భంగా రాకేష్‌నాయక్ మాట్లాడుతూ యూపీ, చత్తీస్గడ్, కర్ణాటక, గుజరాత్ తదితర బీజేపీ పాలిత రాష్ట్రాలలో క్రైస్తవులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చత్తీస్‌ఘడ్‌లో ఆదివాసీల పేరుతో ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ సంస్థలు చర్చిలు, క్రైస్తవులపై దాడులు చేయడన్ని తీవ్రంగా ఖండించారు. దాడులను అడ్డుకోబోయిన పోలీస్‌అధికారులపై దాడి చేయడం హేయమైనచర్యగా అభివర్ణించారు. ఇలాంటి అనాగరిక చర్య దేశభవిష్యత్తుకు ప్రమాదకరమని మానవతావాదులందరూ దీనిని ఖండించాలన్నారు. చట్టం ప్రకారం అందరిని సమానంగా చూడవలసిన ప్రభుత్వం తన కర్తవ్యాన్ని నిర్వర్తించడం లేదన్నారు. కార్యక్రమంలో మానవహక్కులు నేర నిరోధక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేవదానం, జాతీయ అధ్యక్షుడు ఇసంపల్లి అబ్రహం, రాష్ట్ర కార్యదర్శి ఇమాన్యుయల్, మత పెద్దలు ఇజ్రాయిల్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన వైద్యాధికారులు




నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరూ వైద్యాధికారులు బాధ్యతలు మంగళవారం స్వీకరించారు. కొత్తగూడ పీహెచ్‌సిలో పనిచేసిన డాక్టర్ సరోజ, కీర్తినగర్ యూపిహెచ్‌సిలో పనిచేసిన డాక్టర్‌సుమన్‌లు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయటానికి సిబ్బంది అందరూ సహకరించాలని అన్నారు. ప్రజలు కరోనాకేసులు పెరుగుతున్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మంత్రులను కలిసిన టీజీవోస్



నవతెలంగాణ-సుబేదారి

హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్‌లో మంగళవారం తె లంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడి వరం గల్ జిల్లా పక్షాన ఉమ్మడి జి ల్లా కో-ఆర్డినేటర్ ఎ.జగన్ మోహన్‌రావు, రాజేష్ కుమా ర్, రాజేష్ కుమార్ గౌడ్, రత్న వీరాచారీలు మంత్రి, టీజీవో అసోసియేషన్ ఫౌండర్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు మమత, కార్యదర్శి సబిత తదితరులు పాల్గొన్నారు.

టీవీకేఎస్ రాష్ట్ర సభ్యురాలిగా అంబాల స్వరూప

నవతెలంగాణ-ఎల్కతుర్తి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సభ్యురాలిగా ఎన్నికైన అంబాల స్వరూపను సిఐటియు మండల కార్యదర్శి వీణవంక రమేష్ చారి ఆధ్వర్యంలో, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు, ఎల్కతుర్తి భూ పోరాట కమిటీ ,సభ్యులు లోకిని స్వరూప మాట్లాడుతూ, ఉపాధి హామీ పనిని 100 రోజుల నుండి ,200 రోజుల వరకు,పని దినాలు పెంచాలని ,రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని, ఇళ్ల స్థలాల కోసం ప్రతి పేదవారికి 150 గజాల స్థలం ప్రభుత్వ భూమిని ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం స్వరూప మాట్లాడుతూ, అలాగే నాపై ఉంచిన నమ్మకాన్ని మమ్ము చేయకుండా ,ప్రజల సమస్యపై కార్మిక హక్కుల పైన ,నా వంతు కషి చేస్తానని ,రాష్ట్ర నాయకులతో బాధ్యత సహితంగాపని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీవీకేఎస్ రాష్ట్రసభ్యుడు గుమ్మడి రాజుల రాములు, లోకిని స్వరూప, దుంపేటి అరుణ, కమిటీ సభ్యులు ముద్రకొల్ల యాదగిరి, ముద్ర కోళ్ల వెంకటేష్, అంబాల మమత, అల్లి సుమలత, గొల్లె రాధా , జనగాం సరోజ, మేకల కోమల, ఇల్లందుల జమున, మాటూరి ప్రభులత, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సెలవుదినం పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సుబేదారి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో షాపింగ్ మాల్స్ ,బట్టల షాప్స్, కిరాణా షాప్స్, బుక్‌స్టాల్స్ అన్ని రంగాల్లో సంస్థల్లో పనిచేసే కార్మికులకు లేబర్ చట్టంవర్తిస్తుందని యజమానులు కార్మికులందరికీ లేబర్ చట్టం ప్రకారంగా జీతాలు చెల్లించాలని జాయింట్ కమిషనర్ జి.సునీత కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కార్మికుల సెలవు దినం పోస్టర్‌ను జేసీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుచన ఉపేందర్, ఈద శ్రీహరి, గోనే శ్యామ్, గుండుసత్యనారాయణ, అల్ షాప్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కుసుమ శ్యాంసుందర్, కు సుమ సత్యనారాయణ, వల్పదాసు రాజేశ్వర్, రొట్టెరాజు, ఆరెళ్ళ మహేష్ ,నల్ల వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మల్లయ్య



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పుల రేషన్ డీలర్ సామల మల్లయ్యను రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెం ట్‌గా ఆ సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా అధ్యక్షులు బత్తుల రమేష్ బాబు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అలాగే జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా కుసుమ మల్లయ్య, జిల్లా జాయింట్ సెక్రెటరీగా ధారబోయిన అశోక్, జిల్లా కమిటీ సభ్యురాలుగా చల్ల ఉమాదేవిలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం వారికి నియామకపు కాపీలను అందజేశారు.తననియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి మల్లయ్య కృతజ్ఞతలు తెలిపి డీలర్ల సంక్షేమ సంఘం అభివృద్ధికి పాటుపడతానని హామీ ఇచ్చారు.

జీపీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా పెంబర్తి రాజు



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన కారోబార్ పెంబర్తి రాజును జీపీ ఉద్యోగుల సం ఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా నియమించి నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల నరసింహులు మంగళవారం ప్రకటించారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి రాజు కృతజ్ఞతలు తెలియజేశారు. జీపి ఉద్యోగుల సంక్షేమానికి, వారి సమస్యల సాధనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కిన్నెర కొమురయ్య మంగళవారం వ్యవసాయ పనులకు వెళ్లి వచ్చేసరికి ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోయింది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ఊరు రవీందర్రావు షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయిన ఇల్లును పరిశీలించి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం నడికూడ తహసిల్దార్ మహేందర్‌కు సమాచారం అందించారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం కృషి

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్



నవతెలంగాణ-పర్వతగిరి

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కషి చేస్తోందని, అలాగే రాష్ట్రంలోని ప్రతీ గ్రామంలో పారిశుద్యం, పచ్చదనంతో పాటు ఆరోగ్య తెలంగాణ నిర్మించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. పర్వతగిరి మండలం లోని వడ్లకొండ, కల్లెడ, ముంజాలకుంట తండా గ్రామాలలో మంగళవారం సుమారు రూ.3.60 కోట్లతో చేపట్టిన వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డ్, రైతు వేదికలు, క్రీడా ప్రాంగణం, ఆరోగ్య కేంద్రం, మహిళా భవనం అంతర్గత సిసి రోడ్లు వంటి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు. దీనిలో భాగంగా ప్రతీ నెల గ్రామ పంచాయితీలకు నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. పల్లె ప్రగతి కార్యక్రమంతో ఇప్పటికే గ్రామాల్లో ఘననీయమైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఎక్కడా లేనటువంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎంకేసీఆర్ పని చేస్తునారని తెలిపారు. రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, కేసీఆర్‌కిట్ వంటి అనేక ప్రజా సంక్షేమ పథకాలను అందిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల,జడ్పీటిసి బానోతు సింగులాల్,జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్,వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజు యాదవ్,మాజీ ఎంపీపీ రంగు రజిత, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్,ఆయా గ్రామాల సర్పంచ్ లు రాజుయాదవ్, శోభారాణి,వడ్ల కొండ ఎంపిటిసి అత్తి రేవతి, ఎంపిడిఓ చక్రాల సంతోష్ కుమార్,మండల వ్యవసాయ అధికారి టి.ప్రశాంత్ కుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం సావిత్రిబాయిపూలే




సీపీఎం జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

అణగారిన వర్గాల జీవితాల్లో అక్షర దారిని చూపిన తల్లి సావిత్రిబాయి పూలే అని సిపిఎం పార్టీ హన్మకొండ జిల్లా కన్వీనర్, బొట్ల చక్రపాణి అన్నారు. మంగళవారం రాంనగర్ సీపీఎం పార్టీ ఆఫీసులో సావిత్రిబాయి పూలే 192వ జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారినవర్గాల, బాలికల విద్య, సామాజిక దురాచారాలను రూపుమాపడం కోసం సావిత్రిబాయి పూలేచేసిన కృషిని కొనియాడారు. కులవ్యవస్థ బాగా ప్రభలిపోయిన సమాజంలో అందరూ సత్యాన్ని శోధించడానికి కంకణం కట్టుకోవాలనే తత్వాన్ని ప్రచారం చేస్తూ1873లో పూలే దంపతులు సత్యశోధక్ సమాజ్ ప్రారంభించి బాల్యవివాహలకు, మూఢనమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా పోరాడి వితంతువు పునఃర్వివాహలకు మద్దతుగా ఉద్యమాలు నడిపి అణగారిన వర్గాల్లో చైతన్యం నింపిదన్నా రు. కానీ 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఇప్పటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు మహిళల హక్కులను కల్పించడంలో విఫలమైందన్నారు. వారికి సమాజంలో కనీసం రక్షణ లేకపోగా, వారిపై అత్యాచారాలు, దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకుని సామాజిక సేవకు, దేశాభివృద్ధికి ప్రతిఒక్కరు పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సారంపెల్లి వాసుదేవరెడ్డి, జి.ప్రభాకర్‌రెడ్డి, ఎం . చుక్కయ్య, వాంకుడోతు వీరన్న, గొడుగు వెంకట్, మంద సంపత్, డి.తిరుపతి, భానునాయక్, నోముల కిషోర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గొప్ప సంఘ సంస్కర్త : సిహెచ్.చుక్కయ్య

ఎన్జీవోస్ కాలనీ : సావిత్రిబాయి పూలే గారి 192 వ జయంతి సందర్భంగా మంగళవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలోజిల్లా ఆఫీస్ లో కెవిపిస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ గారి అధ్యక్షతన జరిగిన ఇష్టాగోష్టి కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపికేఎస్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాయకులు సిహెచ్.చుక్కయ్య పాల్గొని మాట్లాడుతూ పందొమ్మిదవ శతాబ్దంలో మహిళా విద్య సాధికారతలో కీలక పాత్ర పోషించిన ప్రముఖ భారతీయ సంఘ సంస్కర్త, విద్యావేత్త, కవయిత్రి సావిత్రిబాయిపూలే అని ఆ కాలంలో తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి బీడేవాడాలో పూణేలో మొదటి బాలికా పాఠశాలను సాధించిందని, బాల వితంతువులకు విద్యను అందించడం, విముక్తి చేయడం కోసం ఆమె చాలా కృషి చేసింది అని బాల్య వివాహాలు సతి ప్రాతానికి వ్యతిరేకంగా ప్రచారం చేసింది అని వితంతు పునర్వివాహాల కోసం వాదించింది అని తెలిపారు. అలాగే ఆమె అంటరానితనానికి వ్యతిరేకంగా ప్రచారం చేసిందని, కుల, లింగ ఆధారిత వివక్షను నిర్మూలించడంలో చురుకుగా పనిచే సిందని తెలిపారు. సావిత్రిబాయి పూలే గారి ఆశయా లను కాపాడుతూ ప్రస్తుత సమాజంలో స్త్రీలపై జరు గుతున్న అఘాయిత్యాలను కులమతపరమైన అస మానతలు తొలగించాలని కోరారు.

ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టీ ఉప్పలయ్య, మత్స్యకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గొడుగు వెంక ట్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ ఐడిడబ్ల్యూఏసౌత్ మండల కార్యదర్శి సాంబ రాజు శ్వేత, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాల వేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయ కులు అలకుంట యాకయ్య, దూడపాక రాజేందర్, ఎన్నము వెంకటేశ్వర్లు, నోముల కిషోర్, ఆలకుంట మల్లయ్య, మేకల రఘుపతి, శ్వేత, రాణి, దుర్గ, శోభ, అనిత, రమేష్, రాజు, సంపత్, మురళి, రామ్ కి, స్రవంతి, చామంతి చందర్ పాల్గొన్నారు.

రైతు సంఘాల సంస్థలను బెదిరిస్తే సహించేది లేదు



నవతెలంగాణ-వరంగల్

రైతుల పక్షాన పోరాడే రైతు సంఘాల సంస్థలను అప్రజాస్వామిక పద్ధతుల్లో బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదని ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, రిటైర్డ్ ప్రొఫెసర్లు మరింగంటి యాదగిరా చార్యులు, కూరపాటి వెంకటనారాయణ హెచ్చరించారు. రైతుల పట్ల ఏ మాత్రం ప్రేమ ఉన్న రైతుబంధు సమితి చైర్మన్ పల్లా రాజేశ్వర్ రెడ్డి రైతు ఆత్మహత్యలపై, బెదిరింపు ధోరణిని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతం ఓంకార్ భవన్‌లో మంగళవారం విలేకరులు సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నో ఆశలు ఆశయాలు ఆకాంక్షలతో పోరాడి సాధించుకున్న మన రాష్ట్రంలో రైతు ఆత్మహత్య లేని రాష్ట్రంగా తీర్చిదిద్దామని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన టిఆర్ఎస్ ప్రభుత్వం నేటికీ ఆత్మహత్యలు నివారించకపోవడం సిగ్గుచేటు అన్నారు. కేవలం రైతుబంధు రైతు బీమాలతోనే రైతులకు ఎంతో మేలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ రైతులకు కావాల్సిన మార్కెట్ దోపిడిని అరికట్టి, ఇన్పుట్స్, కనీస మద్దతు ధరను, ప్రకతి వైపరీత్యాల నష్టపరిహారాలను తగిన విధంగా అందించకుండా దోచుకునే వారికే వత్తాసు పలుకుతూ రైతు ఆత్మహత్యలను ఎలా అరికడతారని ప్రశ్నించారు. ఈ గ్రామంలో రాష్ట్రంలో 70 లక్షల మంది రైతులు ఉంటే అందులో 20 శాతం మంది అంటే 14 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారని అధికారిక లెక్కలే చెబుతున్నాయని ఆత్మహత్యల్లో కౌలు రైతుల 80 శాతం మంది ఉన్నారని అలాంటి కౌలు రైతులకు తెలంగాణ రాష్ట్రంలో గుర్తింపు లేకపోవడం దారుణమని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనైనా కౌలు రైతులకు లోన్ ఎలిజిబిలిటీ కార్డులు ఇచ్చి బ్యాంకు రుణాలు సబ్సిడీలు రాయితీలు నష్టపరిహారాలు ఇచ్చేవారని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో సగటున రోజుకు ఇద్దరు ముగ్గురు రైతులు ఏదోఒకఆర్థికఇబ్బందితో ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఏఒక్కరోజు ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను పరామర్శించిన దాఖలాలు కేసీఆర్ ప్రభుత్వానికి లేవని కనీసం రైతుబంధు సమితి చైర్మన్ అని చెప్పుకుంటున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి సైతం పరామర్శించలేదని ఇలాంటి స్థితిలో రైతు సంఘాలు సంస్థలు రైతుల పక్షాన తమకున్న పరిధిలో సహాయ సహకారాలు అందిస్తూ రైతులు ఆదుకోమని చేసిన సర్వే రిపోర్టులను బహిర్గతం చేయడం తప్పుఅని ఊరికిచ్చి కొడతామని బెదిరింపులకు పాల్పడడం ఎంతవరకు సమంజసమని ఈ క్రమంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి అసలు రైతుబంధు సమితి చైర్మనా లేక రైతు శత్రువు సమితి చైర్మనా ఆత్మపరిశీలన చేసుకోవాలని కోరారు. ఇప్పటికైనా ఇలాంటి రైతు వ్యతిరేక విధానాలను ప్రకటనలను బెదిరింపులను మానుకొని రైతు సంక్షేమం కోసం పాటు పడాలని హితవుపలికారు. లేకపోతే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా బాధ్యులు రాచర్ల బాలరాజు, ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఓదెల రాజన్న, ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జు న, ఏఐసీటియు రాష్ట్ర గౌర వ అధ్యక్షుడు నర్రప్రతాప్, ఏఐఎఫ్ డివై రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంద రవి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోరాటి హంసాల్ రెడ్డి, కందికొండ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తిపై పీడీ యాక్ట్ నమోదు



నవతెలంగాణ-ధర్మసాగర్

గంజాయి కేసులో నిందితుడిగా ఉన్న రాథోడ్ కాశీనాథ్ పై పిడి యాక్ట్ కేసు నమోదు చేయడం జరిగిందని కాజీపేట ఏసిపి శ్రీనివాస్ తెలిపారు. మంగళవా రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత సంవత్సరం ధర్మసాగర్ పోలీస్ స్టేష న్ పరిధిలో అక్రమంగా గంజాయి తరలిస్తున్న కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లాకు చెం దిన పలువురు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందనీ,ఇట్టి కేసులో మూ డవ నిందితుడిగా ఉన్నటువంటి రాథోడ్ కాశీనాథ్‌పై మంగళవారం గౌరవ వరం గల్ సిపి ఏవి రంగనాథ్‌ఆదేశాల మేరకు కాశీనాద్ ని అదుపులోకి తీసుకొని పీడీ యాక్ట్ నమోదు చేసి, చర్లపల్లి జైలుకు తరలించినట్లు వివరించారు. కార్యక్ర మంలో కాజిపేట ఏసీపి శ్రీనివాస్, ధర్మసాగర్ ఇన్‌స్పెక్టర్ ఒంటేరు రమేష్, ఎస్ఐ సాయిబాబు పాల్గొనడం జరిగింది.

గ్రామ పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ ఎన్నిక




నవతెలంగాణ-రాయపర్తి

రాయపర్తి మండల గ్రామపంచాయతీ కార్య దర్శుల నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బత్తుల నర్స య్య (వెంకటేశ్వర పల్లి), ప్ర ధాన కార్యదర్శిగా గుగులోత్ అశోక్ నాయక్ (రాయపర్తి), కోశాధికారి మహేందర్ (పన్యా నాయక్‌తండా), గౌరవ అధ్యక్షుడిగా రేమల్లి శంకర్ రావు (గట్టికల్)లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన నర్సయ్య మాట్లాడుతూ గ్రా మాల అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషించే కార్యదర్శుల సేవలు వెలకట్టలేనివి అని కొనియాడారు. కమిటీ ఎన్నికకు సహకరించిన తోటి కార్యదర్శులకు కృతజ్ఞత లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒడేపెళ్లి రాజు, పవన్ సాగర్, శివ కుమార్, అంబెడ్కర్, అనిల్, రాకేష్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో కొనసాగుతున్న జీవన సౌలభ్య సర్వే



నవతెలంగాణ-వరంగల్

కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ మంత్రిత్వ శాఖ ఆన్లైన్ ద్వారా నిర్వహించబ డుతున్న జీవన సౌలభ్య(సిటిజన్ పర్సెప్షన్) సర్వే నగర వ్యాప్తంగా విస్తతంగా కొనసాగుతున్నది. ఇందుకోసం శానిటేషన్, మెప్మా సిబ్బంది క్షేత్ర స్థాయిలో ప్రజల్లో అవగాహన కలుగజేస్తున్నారు. నగరం లోని వివిధ బహిరంగ ప్రదేశాలు, దేవాల యాలు, పార్కులలో సిటీ పర్సెప్షన్ సర్వేకు సంబం ధించి అవగాహన ప్రచారం నిర్వహిస్తు సర్వేలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నారు. ఈ సర్వేకు సంబంధించి డిజిటల్ ప్రదర్శన, వాల్ రైటింగ్స్, ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలు, గోడప్రతులు నగరవాసులకు అందించడం, వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయడం జరుగుతున్నది. ఈ నెల 7 న సర్వే లో పాల్గొనడానికి చివరి గడువు ఉన్నందున పెద్దయెత్తున ప్రజల భాగస్వామ్యాన్ని కోరుతూ ఆన్లైన్ లో పాల్గొనేలా చర్యలు తీసుకో వడం జరుగుతున్నది. ఆండ్రాయిడ్ మొబైల్ ఉన్న నగర వాసులు eol2022.org లింక్ ద్వారా లాగిన్ అయి నగర స్థితి గతుల గురించి అందులో పేర్కొన్న సులభ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని కోరడం జరుగుతున్నదను పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన అరికిల్ల ఐలయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. మంగళవారం స్థానిక సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్ సందర్శించి బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. 50 కిలోల సన్నబియాన్ని అందించి చేయూతనిచ్చారు. ఆయన వెంట ఉప సర్పంచ్ అర్జల సునీత సాంబ రెడ్డి, వార్డు సభ్యులు నూనె ప్రకాష్, మసికె సుమన్, ఏనుగుల అశోక్, గడిపే సదయ్య, దూదిపాల బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

టీఎల్ఎం మండల మేళాను విజయవంతం చేయలి



నవతెలంగాణ-ఐనవోలు

హైస్కూల్లో బుధవారం నిర్వహించబోయే టిఎల్ఎం మేళాకు సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఈ సమావేశం ఉదయం 9:30 గంటల నుండి నిర్వహించబో యే టీఎల్ఎం మండల లెవెల్ మేళాను ఏ విధంగా నిర్వహించాలో మండలంలోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు స్ట్రాంగ్ టీచర్లకు సూచించారు. మండలంలోని ఉపాధ్యాయులందరూ తమ తమ ఎగ్జిబిట్స్ తో వచ్చి ప్రదర్శించి విజయవంతం చేయాలని మండల నోడల్ ఆఫీసర్ తాళ్లపల్లి రమేష్ కోరారు. ఈమేళాకు స్థానిక ప్రజాప్రతినిధులు అందరూ హాజరవుతారని తెలిపారు. ఈ సన్నాహక సమావేశం లో మండల నోడల్ ఆఫీసర్ రామకృష్ణ ఐనవోలు కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీహర్షుడు, పున్నేల్ కాంప్లెక్స్ హెచ్ఎం మాధవి, మండల్ రిసోర్స్ పర్సన్స్ సిహెచ్.లింగారావు, బి బ్రహ్మాచారి ఎం జయేందర్ రెడ్డి, మనోహర్ రావు, స్వప్న అశోక్ వర్ధన్ రెడ్డి, ఐనవోలు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, పున్నేల్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కృష్ణమూర్తి, సీఆర్పీ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు మృతి



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని వరికోల్ గ్రామ మాజీ సర్పంచ్, మాజీ సహకార సంఘం అధ్యక్షుడు, స్వాతంత్ర్య సమరయోధుడు దోమకుంట్ల రాజయ్య (95) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఆయ న నిజాంనవాబు రజకారుల ఆగడాలకు వ్యతిరేకం గా గతంలో క్రియాశీలకంగా పోరాడారు. అయితే వారి నుండి నిర్బంధం ఎక్కువ కావడంతో సహచరులతో కలిసి మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాల్లో క్యాంపులో ఉండి తిరిగి వచ్చి ఉద్యమంలో పాల్గొన్నారు. అతని భార్య కూడా నెల రోజుల క్రితమే మృతిచెందడం బాధాకరం.వారి మృతి పట్ల గ్రామస్తులు ప్రజాప్రతినిధులు సంతాపం తెలిపారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



నవతెలంగాణ-శాయంపేట

రక్తదానం ప్రాణదానంతో సమానమని వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 192 వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని 100 మంది యువకులు పాల్గొని రక్తదానం చేశారు. రక్తం దానం చేయడానికి ముందుకు వచ్చిన యువకులను వైద్యాధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో శాయంపేట పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ అనిత, ఏబిఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కళ్యాణ్, సబ్ ఇంజనీర్ చొక్కారావు, బిఎస్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొమురయ్య, బి ఎస్ ఎస్ జిల్లా కార్యదర్శి సుమన్ అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య మండల అధ్యక్షులు నాలుక ప్రతాప్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బొల్లెపల్లి ప్రసాద్, పూలే యువజన సంఘం అధ్యక్షులు శ్రీకాంత్, విజయ్, రాజు, శివన్న, మనోజ్ పాల్గొన్నారు.

యువత అన్నిరంగాల్లో రాణించాలి : కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

యువత విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. మంగళవారం స్థానిక డిగ్రీ కళాశాలలో యువజన సర్వీసులు క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు 2023 కార్యక్రమాన్ని శాఖ అధికారి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శశాంక ముఖ్య అతిథిగా హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సభను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.



యువత విద్య అభ్యసిస్తూ క్రీడల్లో, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా పాల్గొంటూ అన్ని రంగాలలోనూ రాణించాలని, ఆరోగ్యంతో ఉన్నప్పుడే విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతామన్నారు.స్వామి వివేకానంద చిన్నతనంలోనే యువతను ఉత్తేజపరచిన గొప్ప వ్యక్తులుగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడంతోనే మనం ఈరోజు మహానుభావుడు వివేకానంద జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించు కోగలుగుతున్నామన్నారు. అనంతరం యువతీ యువకులు ప్రదర్శించిన జానపద నత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి అనిల్ కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాసరావు, యువతి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలుపర్చాలి : సీపీఐ

నవతెలంగాణ-చిన్నగూడూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరచాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆయా మండల కేంద్రాలలో ఆస్పత్రులు, జూనియర్ కళాశాలల నిర్మాణం, డబుల్ బెడ్ ఇండ్లలో జరిగే అవినీతి, పేదలకు ఇళ్ల స్థలాలు, దళిత బంధు సంక్షేమ పథకాలలో పారదర్శకత వహించే విధంగా పరిశీలన చేపట్టాలన్నారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పన కోసం నిర్మాణాత్మక పోరాటాలకు రూపకల్పన చేయాలని పిలుపునిచ్చారు. యువతకు ఏటాకోటి ఉద్యోగాలు, నల్లధనం వెలికితీత, రాష్ట్ర విభజన హామీల అమలు, లక్ష రూపాయల రైతు రుణ మాఫీ, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు లాంటి హామీలను అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, నెల్లూరు నాగేశ్వరరావు చిన్న గూడూరు మండల



కార్యదర్శి గంజి శేషాద్రి రెడ్డి, కొరవి మండల కార్యదర్శి కరణం రాజన్న, మరిపెడ మండల సహాయ కార్యదర్శి అబ్దుల్ రషీద్, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

పూలే స్ఫూర్తితో పోరాడుతాం

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీ.నాగయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

సావిత్రిబాయి పోలే పోరాట స్పూర్తితో విద్యా సామాజిక హక్కుల కోసం పోరాడాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీ.నాగయ్య పిలుపునిచ్చారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు యనమల కిరణ్ అధ్యక్షతన స్థానిక జగన్నాథం భవన్లో సావిత్రిబాయి పూలే 192 వ జన్మదినం పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి, ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య అని అన్నారు. ఆమె తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించి బాలికలకు విద్య నేర్పిన మొదటి మహిళా గురువు అని కొనియాడారు. కుల వ్యవస్థకు, పిత్ర స్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారన్నారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమ కారిణి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మందుల మహేందర్ డొనక దర్గయ్య, బిర్రు కిరణ్, పులిపాక నాగరాజు, ఇతరప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కస్తూరిబా గాంధీ పాఠశాలకు సోలార్ లైట్స్



నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఉన్న కస్తూరి భా గాంధీ ఆశ్రమ పాఠశాలను మంగళవారం మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత సందర్శించారు. విద్యార్థినులు, ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు వారి సౌకర్యం కొరకు పాఠశాల ఆవరణలో సోలార్ లైట్స్ కొరకు ఒక లక్ష రూపాయల తన ఎంపీ నిధుల నుండి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ వసంత, గూడూరు మండల బరాస అధ్యక్షులువెంకట కృష్ణ రెడ్డి, ముత్యం వెంకన్న గౌడ్, జడ్పీ కో ఆప్షన్ మహబూబ్ పాషా, పొన్నాల యుగేందర్, ముత్యం శ్రీనివాస్, గుర్రాలసురేష్, బాణోత్‌రాము, సురేష్‌నాయక్‌లు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా క్రికెట్ పోటీలు



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని నమిలిగొండ గ్రామంలో కడియం ఫౌండేషన్ సహకారంతో, కడియం యువసేన ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా క్రికెట్ క్రీడోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈపోటీలు మంగళవారంతో 21రోజుకు చేరాయి. ఈ సందర్భంగా రాష్ట్ర రైస్ మిల్లర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదే వెంకన్న, సీనియర్ నాయకులు బూర్ల శంకర్‌తో కలిసి, జాఫర్‌ఘడ్ మండలం తమ్మడపల్లి(ఐ) సర్పంచ్ గాదెపాక అనిత సుధాకర్ బాబు, ఏటీ తండా సర్పంచ్ బానోతు తులసి, టీటీ తండా సర్పంచ్ భూక్య పార్వతి రవి, కోనాయిచలం ఎంపీటీసీ భాదావత్ దేవేందర్, ఎల్ ఎన్ తండా సర్పంచ్ గుగులోతు వసంత, దుర్గ తండా సర్పంచ్ దేవి, తీగారం సర్పంచ్ గోనె జయపాల్ రెడ్డి, తమ్మడపల్లి (జి) సర్పంచ్ అన్నేపు పద్మ, సురారం సర్పంచ్ మెడిపల్లి రాజేశ్వరి, ముఖ్య అతిథులుగా హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రజాక్ యాదవ్, నాయకులు కోతి రాములు, నీరటిప్రభాకర్, ఉపసర్పంచ్ రాంచంద్రం, యువసేన నాయకులు ఎల్మకంటి నాగరాజు, హఫీజ్, అశోక్, దిలీప్, చందు, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయండి

సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయన్న



నవతెలంగాణ-తొర్రూరు

ఈనెల 11న గూడూరు మండల కేంద్రంలో జరుగు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నార్త్ ఈస్ట్ తెలంగాణ రీజినల్ కమిటీ సభ్యుడు కామ్రేడ్ పెనక వెంకన్న సంతాప బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు కోరారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం తొర్రూర్ డివిజన్ కార్యదర్శి జాటోత్ బిక్షపతి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నెల్లికుదురు సబ్ డివిజన్ కార్యదర్శిఅసూదా యాకూబ్, దొనక సోమయ్య, ఎల్లయ్య, వీరస్వామి, రాములు, సుజాత పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-జఫర్‌గఢ్

టీఎస్ యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో క్యాలెండర్లు ఆవిష్కరించడం జరిగింది. మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజు, భాను ప్రకాష్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి కే.రంజిత్ కుమార్ క్యాలెండర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 317 జీవో వలన నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి, బదిలీలు చేపట్టి ఏర్పడే ఖాళీలలో నూతన ఉపాధ్యాయ పోస్టులను నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాష్, జిల్లా కోశాధికారి తాడూరి సుధాకర్, నాయకులు కృష్ణమోహన్, మహేందర్, దస్తగిరి, బాలాజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు .



పూలే రాష్ట్ర ఉత్తమ అవార్డు ప్రధానోత్సవం

నవతెలంగాణ-మరిపెడ

దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంఘ సేవకురాలు సావిత్రిబాయి పూలే 192వ జయంతిఉత్సవాల సందర్భంగా మంగళవారం రవీంద్రభారతిలో సావిత్రి బాయిపూలే రాష్ట్ర స్థాయి అవార్డ్సను వివిధ రంగాలలో విశేషంగా సామాజిక సేవలందించిన మహిళలకు ప్రత్యేకంగా ప్రధానం చేయడం జరుగింది. ఈ అవార్డుకు మరిపెడ మండలంలోని మరిపెడ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న శివలింగారి రజితకు నేడు రవీంద్రభారతిలో బీసీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అవార్డు పొందిన రజితను పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుడితి ఉపేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్, పిఆర్టీయూ నాయకులు దోమల లింగన్న, కరుణాకర్, గుండ్ల వెంకన్న, గంధసిరి లెనిన్, శ్రీను తదితరులు అభినందించారు.

విద్యార్థులకు నిత్యావసరాల పంపిణీ



నవతెలంగాణ-తొర్రూరు

లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్ సేవలు ప్రశంసనీయమని రీజియన్ చైర్మన్ అన్నారు. లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు జన్మదిన సందర్భంగా టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో చార్టర్ ప్రెసిడెంట్ సూరం రాణి ఉపేందర్ రెడ్డి సహకారంతో వందేమాతరం ఫౌండేషన్‌లోని విద్యార్థులకు వ్యక్తిగత సరుకులు పంపిణీ చేశారు. అదేవిధంగా పాటి మీద ఆలయంలో అయ్యప్ప స్వామి మాలదారులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టీచర్స్ క్లబ్ అధ్యక్షులు రాయిపెల్లి యాకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రీజియన్ చైర్మన్ రేగురి వెంకన్నహాజరై మాట్లాడారు. అన్నార్తులను ఆదుకోవడం, అవసరార్థులకు సహాయం చేయడం లయనిజం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు.ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చింతల సురేష్, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ ఇల్లెందుల శ్రీనివాస్, తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-మరిపెడ



పదవ తరగతి ఉత్తమ ఫలితాల కోసం పాఠశాలలో నిర్వహిస్తు న్న స్టడీ అవర్స్‌లో పిల్లలకు అల్పాహారాన్ని అందించడం కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల తరపున వి.శ్రీనివాసరావు 2000 రూపాయలని విరాళంగా అందించారు. మరిపెడ మండలం ఎల్లంపేట జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.నాగరాజు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పదవ తరగతి తర్వాత ఉన్నత విద్యా కోర్సుల గురించి వివరిస్తూ, వాటిని చేరుకోవడానికి పదవ తరగతి పరీక్ష ఫలితాలు దిక్సూచిగా ఉంటాయన్నారు. అనంతరం విద్యార్థుల హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగరాజు మాట్లాడారు. ఈ రకంగా కెరియర్ గైడ్ లైన్స్ అందివ్వటమే కాకుండా అల్పాహారం కోసం విరాళం అందజేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల మరిపెడ వారి సేవలను ఉపయోగించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బోడమురళీమోహన్, డి.చంద్రబాను, మామునూరు తులసీదాస్, లింగంపల్లి దయానంద్, జి.మంగు పాల్గొన్నారు.

మండల పాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రంలో బ్రదరన్ అసెంబ్లీ ప్రార్థన మందిరంలో మంగళవారం మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. మండల గౌరవ అధ్యక్షులుగా పాస్టర్ బి.దేవదాసు, ఫెలోషిప్ మండల అధ్యక్షులుగా పాస్టర్ దేవరకొండ తిమోతి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పాస్టర్ రాయల సురేష్, ఉపాధ్యక్షులుగా పాస్టర్ పాండు, జనరల్ సెక్రటరీగా పాస్టర్ ఆనంద్, కోశాధికారిగా పాస్టర్ రవిబాబులను మండల పరిధిలో ఉన్న పాస్టర్ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.

మంత్రిని కలిసిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-లింగాలఘనపురం



హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకంరావుని శాసన సభ్యులు తాటికొండ రాజయ్యతో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు, జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శభాకాంక్షలు తెలిపారు.

మంత్రులకు, ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు...



హైదరాబాద్‌లోని మినిస్టర్ కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే రాజయ్యను లింగాలఘనపురం మండలం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువనేత, జెడ్పీటీసీ గుడివంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు దూసరి గణపతి, నియోజకవర్గ వర్కింగ్ కమిటీ కన్వీనర్ నాగేందర్, సర్పంచ్‌లు కృష్ణ, శ్రీధర్, శ్రీపాల్ రెడ్డి, ఎంపిటిసి సిద్దులు, నాయకులు రాజు కుమార స్వామి, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఉగ్గంపల్లి వైద్యాధికారిగా కందుకూరి ప్రవీణ్

నవతెలంగాణ-చిన్నగూడూరు



మండలంలోని ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెగ్యూలర్ వైద్య అధికారిగా కందుకూరు ప్రవీణ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీలో భాగంగా సిద్దిపేట నుండి ఇక్కడికి వచ్చారు. ఈసందర్భంగా వైద్య సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ హెల్త్ రాధాకుమారి, స్టాఫ్ నర్స్ మాధవి, హెల్త్ అసిస్టెంట్ దర్మేందర్, ఆశ జ్యోతి పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి : డిఈఓ రామారావు

నవతెలంగాణ-మహబూబాబాద్



పదవ తరగతి పరీక్షల్లో జిల్లాలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలని డిఈఓ పి.రామారావు అన్నారు. మంగళవారం మహబూబాబాద్ మండలంలోని జెడ్‌పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలను, ప్రత్యేక తరగతులను జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పాస్ కావాలని, ప్రతి పాఠశాల నుంచి నలుగురి నుంచి ఐదుగురు 10/10 స్కోర్ సాధించాలన్నారు. ఉపాధ్యాయులు దానిని తూచా తప్పకుండా పాటించాలని, ప్రతి విద్యార్థి ఉదయం సాయంత్రం వేళ క్లాసులలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీజీ మందుల శ్రీరాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాందాస్ ఉన్నారు.

అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

నవతెలంగాణ-జఫర్‌గడ్

అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వస్తాయని ఎంపీపీ రడపాక సుదర్శన్, జెడ్పిటిసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో సర్పంచ్ మంద మల్లయ్య అధ్యక్షతన డబుల్ బెడ్ రూమ్ దరఖాస్తు దారుల ఎంపికను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ అమలు చేస్తూ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ ఉందన్నారు.సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు అందేలా ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి నిరుపేద కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ అందేలా పారదర్శకంగా ఎంపిక జరగాలని అధికారులకు సూచించారు. రానున్న రోజులలో 70 గజాల స్థలం ఉన్న అర్హులైన లబ్ధిదారులకు కూడా ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ స్వప్న, ఆర్ఐ అనిల్. నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇల్లందుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాటమయ్య బోనమెత్తిన ఎంపీ కవిత



నవతెలంగాణ-గూడూరు

మండలలోని బ్రహ్మణపల్లి గ్రామంలో గౌడ్ కులస్తుల ఆరాధ్య దైవం కాటమయ్య బోనాల పండుగ కార్యక్రమంలో బరాస జిల్లా అధ్యక్షురాలు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులతో బోనం ఎత్తుకున్నారు. ఈ సందర్భంగా కవితమ్మ మాట్లాడుతూ ఇదివరకు గౌడ సంగం బాధ్యుల విజ్ఞప్తి మేరకు ఎంపీ నిధుల నుండి 3 లక్షల రూపాయలు గుడి కాంపౌండ్ వాల్ విధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని గౌడ్ కులస్తులు అందరికి స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో బరాస మండల అధ్యక్షులు వేం.వెంకటకృష్ణా రెడ్డి, బ్రాహ్మణపల్లి గ్రామ గౌడ్ సంఘం బాధ్యులు పుల్లూరి మల్లయ్య గౌడ్, గోపగని రవి, దోనికల రమేష్‌జున్నూరి వెంకన్న, కామగనియాకయ్య, సమ్మెట శ్రీనివాస్, ముత్యం శ్రీనివాస్, బొడిగే సతీష్, బరాస ముఖ్య నాయకులు ముత్యం వెంకన్న గౌడ్, సంపత్ రావు, పొన్నాల యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి రవాణా దారులపై పీడీ యాక్ట్

సీపీ ఆదేశాలతో చర్లపల్లి జైలుకు

నవతెలంగాణ-పాలకుర్తి



మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మించడంతో పాటు ఫోర్ జి పై ఉక్కుపాదం మోపేందుకు వరంగల్ సిపి ఏవి రంగనాథ్ ఆదేశాలు జారీ చేశారని పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం దమ్మాయిపేట గ్రామానికి చెందిన సూర వెంకటి, బొల్లమ్మ చెరువుకు చెందిన కొమిరే రాములు డ్రైవర్లుగా పనిచేస్తూ గత ఏడాది గంజాయిని తరలిస్తుండగా కొడకండ్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయిందని తెలిపారు. గంజాయి తరలించిన వ్యక్తులపై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు తరలించాలని వరంగల్ సిపి ఏవి రంగనాథ్ ఆదేశాలు జారీ చేయడంతో నిందితులు ఇద్దరిని చర్లపల్లి జైలుకు తరలించామని తెలిపారు.

వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నకూస కుమార్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా జిల్లా ఉపాధ్యక్షుడు, చిల్పూర్ మండలం వెంకటాద్రిపేట గ్రామ ఎంపీటీసీ ఎన్నకూస కుమార్,రాష్ట్ర మహాసభల్లో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘంలో తనవంతు బాధ్యతను నిర్వర్తించినందుకు తనపై నమ్మకంతో ఈపదవిలో నియమించిందుకురాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు. తనకు ఈపదవి మరింత బాధ్యతను కలిగించిందని, రానున్న రోజుల్లో వ్యవసాయ కార్మిక సంఘం బలోపేతానికి, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని మాణిక్యపురంలో రెండు రోజుల క్రితం జరిగిన ప్రమాదంలో అకాల మరణం చెందిన రాగం కిష్టయ్య కుటుంబాన్ని బీజేపీ నేతలు మంగళవారం పరామర్శించారు. బిజెపి గ్రామ శాఖ తరపున 8,500/- ఆర్థిక సాయం 50 కిలోల బియ్యం అందించారు. స్టేషన్‌ఘపూర్ అసెంబ్లీ కన్వీనర్ దూసరి విజయ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు బండ ఆంజనేయులు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు చౌదర్పల్లి సతీష్, కిసాన్ మోర్చా నాయకులు రాగం బాలరాజ్, గ్రామ శాఖ కార్యదర్శి వడగం రాజేష్, చుక్క దామోదర్, వడగం హరీష్ సహకారంతో ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల కార్యదర్శి ప్రశాంత్ సురేష్ వినయ్, బిజెపి నాయకులు ఏదుల ఉపేందర్, గ్రామ మాజీ సర్పంచ్ విజయభాస్కర్, చాపల నరసయ్య, గంగుల అబ్బులు, రవి పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ. 4 కోట్లు మంజూరు

కృతజ్ఞతలు తెలిపిన ఆలయ మాజీ చైర్మన్, అర్చకులు

నవతెలంగాణ-పాలకుర్తి



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధిలో భాగంగా గుట్ట చుట్టూ డ్రైనేజ్ నిర్మాణంతోపాటు, ఘాట్ రోడ్ మరమ్మత్తులకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు మంజూరు చేశారని ఆలయ మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ తెలిపారు. ఆలయ అబివృద్ధికి మంత్రి ఎర్రబెల్లి నిధులు మంజూరు చేయడంతో మంగళవారం రామచంద్రయ్య శర్మతోపాటు అర్చకులు మంత్రి ఎర్రబెల్లికి పుష్పగుచ్చాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగ అర్చక జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డివిఆర్ శర్మతో కలిసి ఆయన మాట్లాడుతూ టూరిజం ప్యాకేజీలో పాలకుర్తి ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే.ఎస్.ఆర్. కన్స్ట్రక్షన్ అధినేత నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ చైర్మన్‌గా మోహన్ రెడ్డి

నవతెలంగాణ-గూడూరు



మహబూబాబాద్ జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని జమండ్లపల్లి గ్రామానికి చెందిన కాలసాని మోహన్ రెడ్డి దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ తాత్కాలిక చైర్మన్ కేంద్ర ప్రభుత్వం నియమించింది. మంగళవారం తమిళనాడు రాష్ట్రంలోని నైవేలి కార్యాలయంలో ఆయన బాధ్యతలను స్వీకరించారు. గతంలో సింగరేణి కంపెనీలో జీఎంగా పనిచేసి నైవేలి లిమిటెడ్‌లో సీసీఎంగా దేశంలో వివిధ రాష్ట్రాలలో సిజీఎంగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని పవర్ ప్రాజెక్ట్ సీఈవోగా విధులు నిర్వహించి విశిష్ట సేవలు అందించిన సందర్భంగా రాష్ట్రపతి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లాకు చెందిన వ్యక్తి తెలంగాణ రాష్ట్రానికి చెందిన వ్యక్తి కావడం గర్వకారణంగా చెప్పుకోవచ్చని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు వేం వాసుదేవారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

సింహగర్జన సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కొత్తగూడ

జనవరి 29న మండల కేంద్రంలో జరిగే ఆదివాసి సింహ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆదివాసి హక్కుల పోరాటసమితి తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవిలు పిలుపు నిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల కన్వీనర్ వాసం కుమారస్వామి అధ్యక్షతన ఆదివాసి ప్రజా సంఘాలు, దొరపటేళ్ళు, ప్రజా ప్రతినిధులు, ఆదివాసి ఉద్యోగ సంఘాల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్‌లో ఆదివాసీల హక్కులను, ఆదివాసుల చట్టాలను అమలుచేసి ఏజెన్సీ ప్రాంతంలో పరాయికరణకు గురైన భూములు వనరులను కాపాడుటకు ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు బూర్క యాదగిరి, పడిగే నాగేష్, కొత్తగూడ, గంగారం, గార్ల, బయ్యారంమండలాల ఎంపిటిసి, జెడ్పిటిసిలు, సర్పంచులు, ఆదివాసి ఉద్యోగులు, మహిళా, యువజన సంఘాల ప్రతినిధులు, దొర పటేళ్ల పాల్గొన్నారు.

అంగన్వాడీ సెంటర్లకు చేయూత

నవతెలంగాణ-గూడూరు

గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మట్వాడ సెక్టార్ 19 అంగన్వాడి సెంటర్లకు వేయింగ్ మిషన్ల కొరత ఉండటంతో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్, మట్టేవాడ, జగన్నాయకులగూడెం, దుబ్బగూడం గ్రామ సర్పంచుల సహకారంతో జిల్లా స్త్రీ సంక్షేమ శాఖ సంక్షేమ అధికారిని నర్మదా చేతిలో మీదుగా అంగన్వాడీ టీచర్లకు అందజేశారు. మంగళవారం మండలంలోని మట్టేవాడ గ్రామంలో క్లస్టర్ సమావేశం ఐసిడిఎస్ సూపర్వైజర్ అనిత అధ్యక్షతన ఏర్పాటు చేసి 38,000 రూపాయల విలువగల 19 వేయింగ్ మిషన్లను అంగన్వాడి సెంటర్ల టీచర్లకు అందజేశారు.అనంతరం సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి మట్వాడ సీనియర్ అంగన్వాడీ టీచర్, జిల్లా అవార్డు గ్రహీత పెనుక సుగుణను సన్మానించారు. మట్వాడ సెక్టార్లో 19 వేయింగ్ మిషన్లను అందించిన ఆదివాసి టీచర్ల అసోసియేషన్స్ బాధ్యులను గ్రామ సర్పంచులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మట్వాడ గ్రామ సర్పంచ్ ఈసం సంధ్య సూర్యనారాయణ, జగన్ నాయకుల గూడెం సర్పంచ్ పెనుక రామ్మూర్తి, , గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి నీలోఫర్ ఆజ్మీ సూపర్వైజర్ అనిత, పెనుక భారతి, ఉపాధ్యాయులు వెనుక ప్రభాకర్, ముయ్యబోయిన వెంకన్న, మూతి బద్రి, రేగ పాపారావు, ఊకె లక్ష్మయ్య, మేడ వెంకన్న మద్దెల రమేష్, ధనసరి రమేష్, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

నవశకానికి నాంది 'నవతెలంగాణ'

తహసీల్దార్ చందా నరేష్



నవతెలంగాణ-కొత్తగూడ

నవ శకానికి నాంది పలుకుతూ నిరంతరం ప్రజా సమస్యలను వెలికితీస్తూ నిజాలను నిర్భయంగా రాస్తూ నవతెలంగాణ ప్రజలలో మంచి ఆదరణను సొంతం చేసుకుందని తహసిల్దార్ చందా నరేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో నవతెలంగాణ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా పత్రికలు వ్యవహరిస్తున్నాయన్నారు.నవతెలంగాణ పత్రిక ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందడంలో ముందువరుసలో ఉందన్నారు. కార్మిక, కర్షక, శ్రామిక, రైతుల,పేదల, బడుగు, బలహీన వర్గాల, విద్యార్థి యువకుల అభ్యున్నతికి నవతెలంగాణ పత్రిక నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గంగారం తహసిల్దార్ సూర్యనారాయణ, నాయాబ్ తహసిల్దార్ నర్సయ్య, ఆర్ఐ గిరిబాబు, సీనియర్ అసిస్టెంట్ ఖాదర్, జూనియర్ అసిస్టెంట్ సాంబయ్య, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హాత్ సే హాత్ జోడో యాత్ర విజయవంతం చేయాలి

నవతెలంగాణ-బయ్యారం

హాత్ సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డా.రామచందర్ నాయక్ పిలుపు నిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనవరి 26 వ తేదీన తలపెట్టిన హత్ సే హత్ జోడో యాత్ర భద్రాద్రికొత్తగూడెం జిల్లా శ్రీరాములు సన్నిధి భద్రాచలం నుండి పాదయాత్ర మొదలు పెట్టడం శుభపరిణామం అని అన్నారు. తెలంగాణ రాష్టంలో రాక్షస పాలన సాగుతున్నదని ప్రశ్నించే వారి పై పోలీసులను అధికార పార్టీకి ఒక సైన్యంలా ఉపయోగించుకుంటూ ప్రతిపక్షాల్ని అణగదొక్కుతూ ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి పతనం తప్పదని, జనవరి 26 వ తేదిన జరిగే రేవంత్ జోడో పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్రని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కంబాల ముసలయ్య, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గట్ల గణేష్, ఎంపీటీసీ భూక్యా లక్ష్మి, గుగులోత్ రాంకోటి, తిరుమల సుధాకర్ రెడ్డి, రాంగిరి వెంకటేశ్వర్లు, ఆకునూరి సూర్య నారాయణ, సామ్య, గడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాపూర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ చోరీ

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



చిల్పూర్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో గ్రామ రైతు కో ఆర్డినేటర్ మిణుగు రాజభూపతి వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయం సాగు కోసం అమర్చిన ట్రాన్స్ ఫార్మర్ చోరీకి గురైంది. పరిసర రైతుల పొలాలకు అమర్చిన ట్రాన్స్ ఫార్మర్‌ను దుండగులు పగులగొట్టి చోరీ చేశారు. దీంతో ఆ రైతులకు విద్యుత్ సరఫరా ఆగిపోయింది. తమకు జరిగిన అన్యాయంపై రైతులు, రూరల్ సీఐ సంతోష్ కుమార్, ఎస్సై బొల్లం వినయ్ కుమార్, ట్రాన్స్ కో అధికారులకు తెలియజేయడంతో మంగళవారం ఘటనా స్థలాన్ని సందర్శించారు.

అరూరి గట్టుమట్టు ఫౌండేషన్ ఆధ్వర్యంలో

సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-పర్వతగిరి

మహిళలు అత్యంత ఇష్టంగా జరుపుకునే సంక్రాంతి పండుగ సందర్భంగా అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో మంగళవారం సంక్రాంతి సంబరాలలో భాగంగా మహిళలకు నిర్వహించిన ఆటల పోటీలను ఎమ్మెల్యే రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల్లో ఉత్సాహన్ని, ఉత్తేజాన్ని నింపే విధంగా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ప్రతీ గ్రామంలో సంక్రాంతి సంబరాల పేరుతో మహిళలకు ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు, పాటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సంక్రాంతి సంబరాలులో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగయ్యపల్లిని సందర్శించిన డీవీవో



నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండలంలోని నాగయ్యపల్లి గ్రామాన్ని మంగళవారం డిస్టిక్ విజిలెన్స్ ఆఫీసర్ నరసింహారెడ్డి సందర్శించి గ్రామ విధుల వినియోగం రికార్డును, పారిశుద్ధ్యం చూసి గ్రామ కార్యదర్శి రాజేందర్‌ను అభినందించారు. డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక,పల్లె ప్రకతివనం,నర్సరీ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అంగన్వాడి సెంటర్‌ను సందర్శించి బాలింతలకు, పిల్లలకు అందే పౌష్టికాహారం అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మాదాసి రజిత రమేష్, అంగన్వాడి టీచర్ పోగుల అనోద, కారోబార్ రాజు, సిబ్బంది సారయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట పరిధిలోని మడికొండ, సోమిడి ప్రాథమిక పాఠశాలలను తెలంగాణ రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి కమిటీ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి మన ఊరు మన బడి కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం సందర్శించడం జరిగింది. మడికొండ ప్రభుత్వ పాఠశాలలో 21 లక్షల ఎస్టిమేషన్తో జరుగుతున్న మనఊరు మనబడి పనులను పరిశీలించారు. పనులను వేగవంతంగా నిర్దేశించిన సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులచే పాఠాలు చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సమన్వయంతో పనిచేసి పేదవిద్యార్థుల అభివృద్ధికి తోడ్పడాలని, పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచి పిచ్చి మొక్కలను తొలగించాలని మున్సిపల్ ఉద్యోగులకు ఫోన్లోఆదేశించారు. వారి వెంట అదనపు కలెక్టర్ సంధ్యారాణి,ఆర్జేడి సత్యనారాయణ రెడ్డి, డీఈవో అబ్దుల్ హై ఎంఈఓ రామ్ కిషన్ రాజు, ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, ఏఈ ఉదయ్ కుమార్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి, సిఆర్పిలు రేణుక,రాంప్రసాద్ పీఆర్టియు నాయకులు మన్నె చంద్రయ్య, కోమల్ రెడ్డి, మాలకొండా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహనీయులను కొన్నివర్గాలకే ఆపాదించవద్దు

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హసన్‌పర్తి

మహనీయులను కొన్ని వర్గాలకే అపాదించవద్దని తెలంగాణా రాష్ట్ర శాసనసభ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్ అన్నారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అధ్యక్షతన, సెనెట్ హాల్‌లో ఏర్పాటు చేసిన "192వ సావిత్రిబాయి పూలే జయంతి'సభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. విద్యతోనే సమస్యల పరిష్కార సాధ్యమన్నారు. గొప్ప స్ఫూర్తి ప్రదాత సావిత్రి బాయి పూలే అని,వారి గొప్ప తనాన్ని రాబోవు తరానికి తెలియచేయాలన్నారు. టీం వర్క్‌తో పనులు పూర్తీ చేసుకుందామని, ప్రతి ఒక్కరు బాధ్యతతో మెలగాలని కోరారు. తెలంగాణా రాష్ట్రం విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తుందని, మహిళా రిజర్వేషన్ తెలంగాణా రాష్ట్రంలో సక్రమంగా అమలు జరుగుతుందన్నారు. పూలే దంపతుల జీవిత చరిత్ర పై మరిన్ని పరిశోధనలు, అధ్యయనం నిరంతరం జరగాలని అప్పుడే మహిళా సమస్యల పరిష్కారినికి మార్గాలు దొరుకుతాయన్నారు. ఉద్యమ పురిటిగడ్డ యూనివర్సిటీలు అని, అంబేద్కర్ లాంటి శిష్యులును పూలే దంపతులు అందించారని అన్నారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలల నుంచి మంచి ప్రతిభ గల విద్యార్థులు బయటకు వస్తున్నారని, తెలంగాణా ప్రభుత్వం మహిళా చైతన్యం కోరుతుందన్నారు. విద్యార్థినిలు ప్రతి ఒక్క అవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు. విశ్రాంత ఆచార్యులు ఆచార్య కే.మురళి మనోహర్ మాట్లాడుతూ స్త్రీల వివక్షకు వ్యతిరేఖంగా పూలే దంపతులు కృషి చేసారని, రాజ్యాంగ స్ఫూర్తి కొనసాగించాలన్నారు. నేటి యువత పూలే దంపతులు, డాక్టర్‌అంబేద్కర్ జీవిత చరిత్రను క్షుణ్ణంగా చదవాలన్నారు. సావిత్రి బాయి పూలే జయంతినీ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించాలని, మొట్టమొదటి మహిళా టీచర్ సావిత్రి బాయి పూలే అన్నారు. కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ మాట్లాడుతూ నిజమైన దేశాభక్తురాలు సావిత్రి బాయి పులే అని అన్నారు. మహనీయులను ఒక వర్గానికి పరిమితం చేయటం సరికాదన్నారు. ఛందస వాదానికి వ్యతిరేఖంగా నిలబడిన వ్యక్తీ సావిత్రి బాయి పూలే అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ చైతన్య పూరితంగా ఉండాలన్నారు. ముందుగా దూర విద్య ప్రాంగణంలో పూలే దంపతులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం విశ్వవిద్యాలయ ఆడిటోరియంలోని నూతనంగా ఏర్పాటు చేసిన 'మహాత్మా జ్యోతిరావు పూలే సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ కార్యాలయాన్ని యూనివర్సిటీవైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, ఇతర బాధ్యులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యులు డాక్టర్ ఎం.నాగేంద్రబాబు, ఆచార్య టీ.మనోహర్, ఆచార్య పి.మల్లారెడ్డి, డాక్టర్ గుండాల మదన్ కుమార్, డాక్టర్ బి.చంద్రమౌళి, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు, సభ ప్రారంభంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాస రావు స్వాగతం పలుకగా, బిసి సెల్ సంచాలకులు డాక్టర్ బి.నాగరాజు వందన సమర్పణ చేశారు.

ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-రాయపర్తి

ఆరోగ్యవంతమైన సమాజాన్ని స్థాపించడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని మండల ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో జాతీయ కిటకా జనితవ్యాదుల నియంత్రణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వరంగల్ జిల్లా డిఎం హెచ్ఓ చల్ల మధుసూదన్ తో కలిసి ఎంపీపీ బోదకాలు వ్యాధిగ్రస్తులకు ఉ పశమన కిట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలకు అవసరపడే కంటి వెలుగు వంటి అనేక పథకాలతో ప్రభుత్వం ఆరోగ్య సేవలు అందిస్తుంది అన్నారు. రాష్ట్రంలో పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, తహశీల్దార్ సత్యనారాయణ, డాక్టర్ వెంకటేష్, సర్పంచ్ గారె నర్సయ్య, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎంపీటీసీ ఐత రాంచందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ ఉస్మాన్, చందు రామ్,ఉబ్బని సింహాద్రిలు పాల్గొన్నారు.

యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల వేతనాలు పెంచాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల యొక్క వేతనాలు పెంచాలని కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు శ్రీథర్‌కుమార్‌లోథ్ డిమాండ్ చేశారు. మంగళవారం కాకతీయ విశ్వవిద్యాలయంలో జరిగే ఓ కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌లను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ 30శాతం వేతనాలు పెంచారు కానీ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులకు మాత్రం పెంచలేదన్నారు. కాంట్రాక్ట్ అధ్యాపకులందరికీ వేతనాలు పెంచాలని చెప్పి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం కార్యదర్శి ఆర్‌డి.ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి టెన్నీస్‌బాల్ టోర్నమెంట్‌కు టీఎస్ఆర్ఎస్

హసన్‌పర్తి : జాతీయ స్థాయి టెన్నీస్ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలకు హసన్‌పర్తి టీఎస్ఆర్ఎస్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం అశోక్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర స్థాయి టెన్నీస్ వాలీబాల్ పోటీలలో పాఠశాలకు చెందిన మేఘన, రవళి, పల్లవి, సిరిలు అత్యంత ప్రతిభకనబర్చి జాతీయ స్థాయి టెన్నీస్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 5వ తేదీన న్యూఢిల్లీలోజరిగే జాతీయ స్థాయి పోటీలలో ఎంపికైన విద్యార్థినీలు పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థినీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్‌రెడ్డి, ఏపీటీ విజయలక్ష్మీ, వ్యాయామ ఉపాధ్యాయురాలు కమలకుమారి, ఉపాధ్యాయులు తులసి, రాజకుమారి, అరుణ, వినయ్‌కుమార్, శ్రీనివాస్‌లు అభినందించారు.

ఎస్సై ని కలిసిన టిఆర్ఎస్ ప్రతినిధులు

ఆత్మకూర్ : మండల రెండవ ఎస్ఐ గా జి.అనిల్ కుమార్ ఇటువల బాధ్యతలను చేపట్టగ మంగళవారం కటాక్షపూర్ సర్పంచ్ మచ్చిక యాదగిరి,కొత్తగట్టు సర్పంచ్ బోళ్ల నరేష్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనిల్ మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో మండలాన్ని కొనసాగే విధంగా చూసేందుకు మండల ప్రజా ప్రతినిధులు,ప్రజలు సహకారాన్ని అందించాలని కోరారు.

అయ్యప్ప పడిపూజలో ఎమ్మెల్యే నరేందర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గలోని శ్రీ సీతా రామాంజనేయ ఆలయ అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమానికి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. పూజా కార్యక్రమం అనంతరం అయ్యప్ప స్వాములకు ఎమ్మెల్యే నరేందర్ అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్, నాయకులు జోగు చంద్రశేఖర్, వేముల నాగరాజు, పద్మ గంగాధర్, మర్రి చందు, మేకమల్ల వెంకటేష్, క్యాతం రంజిత్, చిలువేరు పవన్, పల్లకొండ హరి, నూకల రాణి, ఐదులాపురంబ్రహ్మాచారి,బానోతుకిరణ్ నాయక్‌పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక, పెద్దకోడపాక గ్రామాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం పి ఆర్ టి యు నూతన సంవత్సర క్యాలెండర్ను మండల శాఖ అధ్యక్షులు తోట రాజా యుగేందర్ ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యల సాధనకు పిఆర్టియు కృషి చేస్తుందని అన్నారు. ఉపాధ్యాయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బానోతు సుధాకర్ రాథోడ్, మండల నోడల్ అధికారి వెంకటేశ్వరరావు, హెచ్ఎం అనురాధ, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు బండారి మధు, సారంగపాణి, సధాకర్, బాల గంగాధర రాజు, సురేందర్, నన్నే సాయబ్, శ్రీధర్, దేవేందర్, సంధ్యారాణి, రఘు, స్వామి పాల్గొన్నారు.

నేడు రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-పరకాల

పరకాల నియోజకవర్గ పట్టణ కేంద్రంలో కె ఆర్ ఆర్ ఫౌండేషన్, డీజీ యోధ ఐటీ హబ్ రూరల్ చైర్మన్ కొక్కిరాల రాకేష్ రావు ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో క్రికె ట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు మంగళవారం కె ఆర్ ఆర్ పౌండేషన్ చైర్మన్ కొక్కిరాల రాకేష్ రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్ ప్రారంభానికి ఎమ్మెల్యే చల్లా ధర్మా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు టోర్న మెంట్‌లో పాల్గొనే ప్రతి టీం రెండువేల ఎంట్రీ ఫీజు చెల్లించి టోర్నమెంట్ లో పాల్గొనాలని ప్రథమ బహుమతి రూ.50 వేలు, ద్వితీయ బహుమతి రూ.25 వేలతో పాటు షీల్డ్ అందజేస్తామన్నారు.

విమర్శలు కాదు ... అభివృద్ధి కావాలి

నవతెలంగాణ-దామెర

బీఆర్ఎస్ నాయకులు తమ స్థాయిని మరచి మాట్లాడవద్దని పరకాల అభివృద్ధిని మాత్రమే బీజేపీ కోరుకుంటున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడాడుతూ సర్పంచు లు చేసిన పనులకు బిల్లులు రాక సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ముందు వారికి సకాలంలో చెల్లింపులు జరిగేలా బీఆర్ఎస్ నాయకులు చూడాలని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు దామెర సర్పంచ్ శ్రీరామ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి కొన్ని జితేందర్ రెడ్డి, మాదారపు రతన్, వీసం రమణారెడ్డి, గంకిడి బుచ్చిరెడ్డి. నాగరాజు. రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమిటీపై దుష్ప్రచారం సరికాదు

నవతెలంగాణ-కాశిబుగ్గ

కొంతమంది వ్యక్తులు కుట్రపూరితంగా పనిగట్టుకుని, తమపై కరపత్రాల రూపంలో దుష్ప్రచారం చేయడం సరికాదని సీతారామాంజనేయ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి దాసరి రాజేష్ అన్నారు. మంగళవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో దాసరి రాజేష్ మాట్లాడుతూ కాశిబుగ్గ ఓసిటీ లోని సీతారామాంజనేయఆలయానికి చెందిన భూమిని కొంతమంది ఆక్రమించుకునేందుకు ప్రయత్నించగా తాము కోర్టుకు వెళ్లామని తెలిపారు. కమిటీ అధ్యక్షుడు, కన్వీనర్, ఉపాధ్యక్షుడు కమిటీ సభ్యులతో కలిసి కళ్యాణ మండపం కోసం కోర్టులో కొట్లాడుతుంటే కొంతమంది కరపత్రాల రూపంలో దుష్ప్రచారం చేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. ఆలయానికి సంబంధించిన ప్రతి పైసాకు లెక్కలు ఉన్నాయని తెలిపారు. తమపై వచ్చిన ఆరోపణలపై తాము ఎక్కడైనా ఎప్పుడైనా బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.



ఘనంగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు







నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట మంగళవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఉద్యోగుల కార్మికుల సంఘం, టీ ఎమ్మార్పీఎస్, జాక్, సిఐటియు,కెవిపిఎస్ ఆధ్వర్యంలో రాజారాపు భాస్కర్ అధ్యక్షతన సావిత్రి బాయిపూలే 192వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గౌరీ శంకర్ ,ధర్మరాజు సింగారపు బాబు మాట్లాడుతూ సావిత్రిబాయి ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొట్ల బిక్షపతి, బొట్ల రమేష్, ఆరూరి కుమార్, వాస్కుల రాజేష్, మూకంగి రఘు, సుధాకర్, ఏలియా, సుఖ్ దేవ్ తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ మైదానం సెంటర్లో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షులు పరికరాల రమేష్ ఆధ్వర్యంలోసావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వరంగల్ మండల కార్యదర్శి బుస్స రవీందర్, పరికరాల రమేష్, జన్ను రవి, బూజుగుండ్ల రమేష్ ,మహిళా సమాఖ్య కార్యదర్శి తాళ్లపల్లి రహేలా, దస్రు ,మార్కండేయ పాల్గొన్నారు.

పర్వతగిరి : మండలంలోని గోపనపల్లి ఉన్నత పాఠశాలలో మన దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 192వ జయంతి సందర్భంగా మంగళవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె. లింగమూర్తి అధ్యక్షత న ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాల మహిళా ఉపాధ్యాయులను మరియు అంగన్వాడీ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు లింగమూర్తి మాట్లాడుతూ 'మూఢనమ్మకాలు, అంటరానితనం, వివక్షత, నిరక్షరాస్యత వేళ్లూనుకున్న అప్పటి కాలంలో తాము విద్యావంతులై అణగారిన వర్గాలలో మహిళా అక్షరాస్యత పెంపొందించేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు సావిత్రిబా యి పూలే అని, ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు సమాజ నిర్మాణానికి పాటుపడాలని సూచించారు.అనంతరం ఉపాధ్యాయులు అబ్దుల్ గఫార్, మేకిరి దామోదర్, సావిత్రిబాయి పూలే జీవిత విశేషాలను, సమాజానికి ఆమె చేసిన సేవను విద్యార్థులకువివరించారు. ఈ కార్యక్రమం లో బాగంగా ఆంగ్ల భాషోపాధ్యాయురాలు వాసవి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు శ్వేత, అంగన్వాడీ ఉపాధ్యాయులు ఉపేంద్ర, సరితలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూర్ణచందర్ రావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, వాసవి, కుమారస్వామి, ఫరీద్, శ్రీధర్, సదానందం, ప్రణయ్ కుమార్,గుండు కరుణాకర్,శ్వేత,ఉపేంద్ర, సరిత పాల్గొన్నారు.

చెన్నారావుపేట : కుల వివక్షతకు,బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీర మహిళ సావిత్రిబాయి పూలే 192 వ జయంతిని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఉపాధ్యాయనీయుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రత్యేక అధికారిని మెట్టుపల్లి జ్యోతి, సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంజుల, సరస్వతి, కమలమ్మ, సుమలత, స్వరూప దేవిక, అనిత, సుజాత, మౌనిక, నాగరాణి, రజిత తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

సుబేదారి : సావిత్రిబాయిపూలే ఆశయాలను కొనసాగిస్తామని డీవైఎఫ్ఐ ఖాజీపేట మండల కార్యదర్శి చిలుక జంపన్న అన్నారు. మంగళవారం దర్గా కేంద్రంలో సావిత్రిబాయిపూలే 192 వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ మేరకు మాట్లాడుతూ సమాజంలో విద్య పట్ల వ్యతిరేకత ఉన్న కాలంలోనే మహిళలు పురుషులతో సమానంగా ఉండాలని సావిత్రిబాయి పూలే పోరాడిందనన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితమంతా పనిచేసిన జ్యోతీరావ్ పూలే తరహాలోనే సావిత్రీబాయి సైతం మహిళల కోసం పని చేశారని కొనియాడారు. వారి ఆశయాల కోసం దేశ అభివద్ధి కోసం ప్రతిఒక్కరం పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివరాత్రి కర్నాకర్, ప్రణయ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

నడికూడ : చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ వహించగా, ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి పాల్గొని ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న నెగ్గల శ్రీదేవి, మోడెం సుకన్యలను శాలువా, పూలమాల ప్రశంసా పత్రంతో సర్పంచ్, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోలం పల్లి విజేందర్, బాబురావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా రీజినల్ అధికారి ఆర్సిసి విద్యారాణి పాల్గొనగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సంధ్యారాణి సమక్షంలో ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘము ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ, ఆధునిక ప్రపంచసృష్టి కర్తలు కారల్ మార్క్స్, మహాత్మా జోతిబా పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, దక్షిణ భారత సామాజిక విప్లవ నిర్మాత పెరియార్లు మానవ చరిత్ర ఉన్నంత కాలం వారి భావజాలం ఈ నేలపై నిక్షిప్తమై ఉంటుందన్నారు. అసమానతల దాష్టీక వ్యవస్థ నిర్మూలన అనంతరం ఏర్పడే ఉన్నతమైన సమతా మమతల మానవ ప్రపంచంలో సైతం వారు సైద్ధాంతికంగా జీవించే ఉంటారని.భారతీయ మొదటి మహిళా విద్య వేత్త చదువుల తల్లి సావిత్రి భాయి పూలే వచ్చే వరకు భారతీయ సమాజంలో మహిళలకు మనుధర్మ శాస్త్రం చదువును నిషేధించి కేవలం పిల్లలను కనే యంత్రాలుగా, వంటింటి బానిసలుగా ఉన్న కాలంలో మనుధర్మ శాస్త్రాన్ని ధిక్కరించి మహిళలకు చదువు నేర్పి, మహిళా హక్కుల కోసం నిలబడే వీరవనితలను తీర్చి దిద్దిన ధీరవనిత సావిత్రి భాయి పూలే అణగారిన వర్గాల సేవకు పిల్లలు పుడితే లక్ష్య సాధనకు ఇబ్బందులు ఎదురవుతాయని పిల్లలు పుట్టకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకొని కోట్లాది మంది భారతీయులే తన కుటుంబ సభ్యులుగా భావించిన మాత మూర్తి సావిత్రి భాయి పూలే. స్త్రీలకు విద్య హక్కు కోసం, సతీసహగమనపు దుర్మార్గమైన చర్యలకు వ్యతిరేకంగా ఉద్యమించిన ఉద్యమ సేనాని. స్త్రీలను సమీకరించి చదువు నేర్పి, స్త్రీ స్వయం ఆత్మగౌరవంతో నిలబడే జ్ఞానాన్ని అందించిన జ్ఞాన జ్యోతి సావిత్రి భాయి పూలే నేడు దేశంలోనీ ప్రతి మహిళ స్వేచ్ఛ గా చదువుకుంటుంది అంటే ఆ మహ తల్లీ త్యాగ ఫలితమేనని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షులుఅంబాల మహేష్, గురుకుల పాఠశాల పేరెంట్స్ కంచి ప్రధాన కార్యదర్శి గొర్రె కుమారస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : న్యూ లయోలా హై స్కూల్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 192 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. కేయూ అసిస్టెంట్ రిజిస్టర్ అశోక్‌బాబు,దండుమోహన్ న్యూ లయోలా హై స్కూల్ కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్, సుప్రజా, కార్తీక్ సమీర్దీన్ , సంజీవయ్య ,బొనగాని యాదగిరిగౌడ్, ఉపాధ్యాయులు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొంతమంది విద్యార్థులు సావిత్రిబాయి పూలే వేషధారణలో అలరించారు. అనంతరం క్విజ్ కాంపిటీషన్ , వ్యాసరచన, ఎలెక్టీట్యూషన్ కాంపిటీషన్లో విజేతలకు అందరికి అతిధులు కరస్పాండెంట్ క్రాంతి, ఉపాధ్యాయ సిబ్బంది బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పరకాల : ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మడికొండ శీను ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు .ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి మడికొండ శీను పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోనే మొదటి మహిళగా ఉపాధ్యాయ వత్తిని చేపట్టి మొదటి మహిళ పాఠశాలను స్థాపించిన గొప్ప మహానుభావులను కొనియాడారు. వారి భర్త జ్యోతిరావు పూలే ఆశయాలను పరిగణలోకి తీసుకొని దేశంలో మహిళల విద్య అభివద్ధికి ఎంతో సేవ చేసిందని అన్నారు. నేటి మహిళలు, విద్యార్థులు సావిత్రి జ్యోతిరావు పూలే దంపతులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుండాలని కొనియాడారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురు జయపాల్ రెడ్డి, మాదారం పిఎసిఎస్ చైర్మన్ లింగమూర్తి ,బి ఆర్ ఎస్ నాయకులు మార్క రఘుపతి గౌడ్, శనగరపు నవీన్ ,బొచ్చు కరుణాకర్, బియబాని ,చిరంజీవి, రమేష్ ,మహిళా పట్టణ అధ్యక్షురాలు గంట కళావతి ,కార్యకర్తలు తదితరులు.

కాశిబుగ్గ : సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు సమాన హక్కుల సాధన కోసం పోరాడాలని 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలను మంగళవారం స్వర్ణ భారతి యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో దేశాయిపేటలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ కవిత మాట్లాడుతూ విద్య ద్వారానే సామాజిక చైతన్యం, హక్కుల సాధన సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి పూలే 18వ శతాబ్దంలోని దళిత గిరిజన ప్రాంతాలలో మహిళలకు అక్షరాలు నేర్పించిందన్నారు. సావిత్రిబాయి పూలే విగ్రహ ఏర్పాటుకు తన వంతు కషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ సూపర్వైజర్ జన్ను కోర్నెల్, సామాజికవేత్త డాక్టర్ పాలడుగుల సురేందర్, స్వర్ణ భారతి యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు పాలడుగుల నిర్మల, ఆరోగ్య కేంద్ర సిబ్బంది జ్యోతి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సీపీఎం కాశిబుగ్గ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ....

మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి స్ఫూర్తితో మహిళలు ఎదగాలని సిపిఐ (ఎం) కాశీబుగ్గ ఏరియా కమిటీ కార్యదర్శి ఎండి బషీర్ అహ్మద్ పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే నూట 192వ జయంతి వేడుకలను మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎంహెచ్ నగర్ -2లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బషీర్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సావిత్రిబాయి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. సావిత్రిబాయి పుట్టిన రోజైనా జనవరి 3ను మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంహెచ్ నగర్ 2 కార్యదర్శులు వెన్న పూస రమేష్, దిడ్డి సుమన్, జన్ను సురేష్, వట్టి కల్పన, సిఐటియు నాయకులు, స్థానిక ప్రజలు, పాల్గొన్నారు.

కాశిబుగ్గలోని నరేంద్ర నగర్ (గుడిబడి) ఉన్నత పాఠశాలలో మంగళవారం సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలను పాక సునీత దేవి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రధానోపాధ్యాయుడు కుంట రవికుమార్ మాట్లాడుతూ అణగారిన వర్గాల చైతన్యం కోసం మహిళ ఉపాధ్యాయులుగా సామాజిక విప్లవకారిణిగా బహుముఖ పాత్ర పోషించి దేశ చరిత్రలో నూతన అధ్యయనాన్ని లిఖించిన సావిత్రిబాయి పూలే జీవితం నేటి మహిళలకు ఆదర్శనీయమన్నారు. నాటి మూఢాచారాలపైనమహిళలను అబలలుగా చూసిన సాంప్రదాయాల పైన తన జీవితమంతా పోరాటం చేసిన వ్యక్తి సావిత్రిబాయి అన్నారు. సమావేశంలో ఉపాధ్యాయుడు రచయిత అజయ్ బాబు సావిత్రిబాయి పూలే స్మారక ఉపన్యాసం చేశారు కార్యక్రమంలో సుధా బిందు, సరిత, శ్రీవాణి, సరిత, సుజాత, సదాలక్ష్మీ, లత, వనజ, రమణిలు పాల్గొన్నారు.

కాజీపేట : తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో కాజీపేట రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ నందు సావిత్రీబాయి పూలే 192 జయంతి నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాజీపేట రైల్వే స్టేషన్ మేనేజర్ బాలరాజు, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ కాజీపేట కో, ఆర్డినేటర్ నాయిని సదానందం హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 175 సంవత్సరాల క్రితం బడుగు బలహీన వర్గాలందరికి విద్య అవసరమని, భర్త జ్యోతిరావు పూలే కోరిక మేరకు విద్యాభ్యాసం చేసి అందరికి విద్య నేర్పించారని, అవమానాలను, దాడులను ఎదుర్కొని నిలబడి, వితంతువులకు చేయూత నిచ్చి, గర్భిణీ స్త్రీలకు ప్రసవాలు చేసి పాఠశాలలను ఏర్పాటు చేసిన మహనీయురాలని, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. వారి జయంతి రోజును భారతదేశ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా భారత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని, పాఠశాలలో అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాలను జరుపాలన్నారు.

ఈ కార్యక్రమంలో మహిళా రైల్వే ఉద్యోగులు లావణ్య, విజయ కుమారి, టిఐ అగ్గి రవిందర్, రైల్వే ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ డిఎల్ఎస్ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ నాయక్, శ్రీనుబాబు, ఓబిసి అసోసియేషన్ డిఎల్ఎస్ బ్రాంచ్ అధ్యక్షులు అంజనేయులు, రైల్వే జేఏసీ నాయకులు కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ కోండ్ర నర్సింగారావు,ట్రెజరర్ చింతా తిరుపతి, కో కన్వీనర్లు భాస్కర్, సురేష్ కుమార్, తిరుపతి, ప్రవీణ్, రవిందర్, యెల్లస్వామి, రమేష్ యాదవ్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షుడు వీరన్న రైల్వే ఓబిసి సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షుడు రేండ్ల రమేష్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కడిపికొండ ప్రభుత్వ పాఠశాలలో ....

కాజీపేట మండలం కడిపికొండ గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్ నమిండ్లా శ్రీనివాస్ శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రమ రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సుంచు చంద్రయ్య, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, గుర్రపు కోటేశ్వర్, బోయిని కుమార్ యాదవ్, 47వ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్, రాజారపు స్వామి,నాయకులు ఇమ్మడి బాబు, సత్యవరం మధుకర్, బస్కె ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో....

బడుగు బలహీన వర్గాల అభివద్ధి కొరకు కషిచేసిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 192 వ జయంతి వేడుకలు కాజీపేట పరిధిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కాజీపేట దర్గా కేంద్రంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివైఎఫ్ఐ కాజీపేట మండల కార్యదర్శి చిలుక జంపన్న హాజరై సావిత్రిబాయి పూల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విద్య పట్ల వ్యతిరేకత ఉన్న కాలంలో మహిళలు, పురుషులతో సమానంగా ఉండాలని సావిత్రిబాయి పూలే పోరాడిందనన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం జీవితమంతా పనిచేసిన జ్యోతీరావ్ పూలే తరహాలోనే సావిత్రీబాయి సైతం మహిళల కోసం పని చేశారని, వారి ఆశయాలు, దేశ అభివద్ధి కోసం ప్రతి ఒక్కరు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివరాత్రి కర్నాకర్, ప్రణయ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో..

కాజీపేట ఆర్ఇసి నందుగల పిఎఫ్ ఆఫీస్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రాలలో కెవిపిస్ జిల్లా కమిటీ, సీపీఎం హన్మకొండ సౌత్ మండల కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెవిపిఎస్ జిల్లా నాయకులు, సీపీఎం సౌత్ మండల కమిటీ నాయకులు పాల్గొని సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, సీపీఎం సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ సావిత్రి బాయి పులే మానవ హక్కులు, సామాజిక సమస్యలు, స్త్రీలను చైతన్యపరచడానికి 1852లో మహిళా సేవామండల్ మహిళా సంఘాన్ని స్థాపించారు. మహిళా హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నినదించరాన్నరు. అసత్యాలతో, అగ్రవర్ణ దురహంకారపు కులవ్యవస్థగా నిర్మాణమైన సమాజంలో సత్యాన్ని శోధించడానికి 1873 లో భర్త మహాత్మా పూలేతో కలసి సత్యశోధక్ సమాజ్ ను ప్రారంభించి బాల్యవివాహలకు, మూఢనమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా, వితంతువు పునర్వివాహల కొరకు అసమాన బ్రాహ్మణ వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం నడిపారన్నారు. ఈ కార్యక్రమంలో నోముల కిషోర్, ఎన్నాము వెంకటేశ్వర్లు, రాజు, రమేష్, తౌటము వెంకన్న, నర్సింహ, దామోదర్, సరిత, స్వాతి, శేఖర్, గోపి, గణేష్, శ్రీను, మురళి, సంపత్, నాగేశ్వర రావు, రాణి, శోభ, దుర్గ, శ్రీదేవి, సరోజన, రవళి తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : చదువుల తల్లి సావిత్రి బాయి పూలే అందించిన స్ఫూర్తితో మహిళా సమస్యలపై ఉద్యమించాలని ఐద్వా పట్టణ కార్యదర్శి ఎండీ.ఫరీదా అన్నారు. మంగళవారం పట్టణంలోని ఐద్వా కార్యాలయంలో సావిత్రి బాయి పూలే192వ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూల వేసి నివాళ్లర్పించారు.మహిళల చదువుల కోసం సావిత్రి బాయి పూలే పోరాడిందన్నారు.మహిళా చైతన్యవంతులుగా చేయడంలో సమాజంలో రుగ్మతలను రూపుమాపుమాపడానికి విశేష కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కోశాధికారి బిట్ర స్వప్న, నాయకులు గణిపాకా ఇంద్ర, బీ.లక్ష్మీ, జెట్టి విజయలక్ష్మీ, బీ.యాకలక్ష్మీ, న్సింగరాములు తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎఫ్‌డీడబ్ల్యూ ఆధ్వర్యంలో..

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 192వ జయంతి నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఏఐఎఫ్‌డీడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల రాగసుధ మాట్లాడుతూ భారత దేశ మొట్ట మొదటి ఉపాధ్యాయురాలిగా సావిత్ర బాయి పూలే సంఘ సంస్కర్త అని స్త్రీల హక్కుల కోసం అభ్యున్నతికై అలుపెరగని కృషి చేశారని తెలిపారు. ఆమె స్ఫూర్తితో మహిళ సమస్యలపై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జన్ను జమున, గణిపాక బిందు, మైరసు అరుణ, పద్మ, లక్ష్మీ, సరిత, చాంద్‌బీ, సరస్వతి, దేంద్ర, భారతి, ఆస్మా, హసీనా తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎఫ్‌డబ్ల్యూ ఆధ్వర్యంలో..

సీపీఐ కాలనీలో భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 192వ జయంతి నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లర్పించారు.ఆధిపత్య వర్గాలను దిక్కరించి సావిత్రి పూలే విద్యా ద్వారానే స్త్రీ జాతికి విముక్తి సాధ్యమని తొలి ఉపాధ్యాయురాలుగా విశేషంగా పాటుపడ్డారని కొనియారు.ఆమె మహిళలందరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య మండల కార్యదర్శి చెల్లి మమత, శ్రీకళ, సంతోష, పర్వీణ, సోని సరోజన, సరిత, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో..

పట్టణంలోని బాలాజీ మహిళా డిగ్రీ కళాశాల ఆవరణంలో సావిత్రి బాయి పూలే 192వ జయంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ తొలి ఉపాధ్యాయురాలిగా మహిళల చదువుల కోసం నిరంతరం సావిత్ర బాయి పూలే కృషి చేశారన్నారు. సమాజంలోని కుల రుగ్మతలను రూపుమాపడానికి పూలే దంపతులు పోరాడినారని కొనియాడారు.విద్యార్థినీలు పూలేను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ నాయకులు రవీందర్, సంతోష్, ప్రవీణ్, సిద్దు, సుప్రియ, అనూష, లహరి, శృతి, కావ్యశ్రీ, కావేరి, రమ్య, శ్రీవల్లి, అనుశ్రీ, సునిత, రజిత, శాలిని, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : సావిత్రిబాయి పూలే 192 వ జయంతిని కెవిపిఎస్ మండల కార్యదర్శి మామిడి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ సుభాషిని దేవి సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మసాగర్ : మహిళా మొదటి ఆది గురువు సావిత్రిబాయి పూలే అని ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వర్ అన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం సావిత్రిబాయి జన్మదినం పురస్కరించుకొని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రాంతమైన అభివద్ధి చెందాలన్నా స్త్రీ పురుష బేధం లేకుండా విద్యాపరంగా అభివద్ధి చెందాలన్నారు . సామాజిక అభివద్ధిలో విద్య పాత్ర అను అంశాన్ని నిర్వహించిన ఈ సదస్సులో బాలిక విద్య పట్ల సావిత్రిబాయి పూలే చేసిన ఉద్యమాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు అనిత ,శ్రీదేవి ,కిరణ్మయి, రాజమ్మ, డాక్టర్ పద్మజలను ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రకాష్, సురేష్ సునీత తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : చదువుల తల్లి తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి భాయ్ పూలె ఆశయాలను కొనసాగిస్తామని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల అధ్యక్షులు దామెరరాజు,కార్యదర్శి అర్షం రాంకీ అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో సావిత్రి భాయ్ పూలె జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల బాధ్యులు మాట్లాడుతూ అణగారిన వర్గాల నుండి మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి భాయ్ పూలె సేవలు మరువలేనివని కొనియాడారు. సావిత్రిబాయిపూలె ఆశయాలను ప్రతిఒక్కరు ఆచరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిస్ మండల ఉపాధ్యక్షులు జన్ను మహేందర్,శాయంపేట కెవిపిస్ మండల ప్రధాన కార్యదర్శి బోట్ల కుమార్, పరకాల నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బయ్యా తిరుపతి,ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి కుక్కల రఘుపతి, యాదవ సంఘం అధ్యక్షులు కాడబోయిన మొగిలి,వారికెల రామకష్ణ,నాగెల్లి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని పత్తిపాక గ్రామంలో స్థానిక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆడపిల్లల చదువుల కోసం నిరంతరం పోరాటపడిన మహనీయురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతుగంటి సరోజన మల్లయ్య, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రవీణ్, పిఎసి ఎస్ డైరెక్టర్ కందగట్ల ప్రకాష్, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

మట్టెవాడ : నిరంతరం మహిళాల అభ్యున్నతికి మహిళలకు విద్య అందించాలనే త్రాపర్యంతో పనిచేసిన చదువుల తల్లి మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని సిపిఎం రంగశాయపేట ఏరియా కమిటీ సభ్యుడు గణేపాక ఓదెలు అన్నారు. మంగళవారం జక్కలొద్ది లో సావిత్రిబాయి పూలే 192వ జయంతి సందర్భంగా సిపిఎం పార్టీ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పూల మాలవేసి నివాళి అర్పించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో మహిళలను చిన్నచూపు చూస్తూ బానిసలు చూస్తున్నటువంటి ఈ సమాజంలో మహిళల అభ్యున్నతి కోసం, మహిళల చదువు కోసం నిరంతరం పోరాడిన మహిళా మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి . ఆ రోజుల్లో సమాజంలో ఉన్నత వర్గాలు ఆడపిల్లలకు చదువు అవసరం లేదని ఆడాలి వాళ్లు ఆవల గానే ఉండాలి తప్ప చదువుకుంటే చైతన్యవంతులు అవుతారని చదువు చెప్పడానికి వెళ్లిన సావిత్రిబాయి పూలేను అనేక రకాలుగా అవమానించిన కూడా పట్టుదలతో మహిళా చదువు కోసం కషి చేశారని గుర్తు చేశారు. ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటు పాడిన మహిళా చైతన్య మూర్తి సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కషి చేసిన సామాజిక ఉద్యమకారిణి దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శులు బుఖ్య విజయ్ నాయక్ తూర్పటి కవిత స్వాతి ఓరు రేణుక ఏండి నదియా యాకుబ్ పాషా సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : మహిళా విద్య ప్రదాత సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను మంగళవారం మండలకేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జగ్జీవన్ రాయి విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగు కుమార్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య ద్వారా సమాజంలో ఉన్న అసమానతలను చదును చేయాలని 18వ శతాబ్దంలోనే మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రీబాయి పూలే దంపతులు కష్టపడ్డారు అని తెలిపారు. మొక్కవోని వారి దీక్ష వల్ల అప్పటి సమాజంలో హీన స్థితిలో ఉన్న స్త్రీల జీవితాలకు అండ దొరికింది అని పేర్కొన్నారు. జ్యోతిబా పూలే ప్రోత్సాహంతో స్వయంగా చదువుకున్న సావిత్రీబాయి దేశంలో మహిళా విద్యకు దారిదీపం చూపింది అని కొనియాడారు. అనంతరం మహిళ ఉపాధ్యాయురాలను శాలువాలు కప్పి సన్మానించారు, లద్దుదారులకు సీఎం రిలీఫ్ చెక్కులు అందచేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత అయిత మల్లేష్, తహశీల్దార్ కుసుమ సత్యనారాయణ, రైతుబంధు అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు, విగ్రహ దాత ఐత యాకయ్య, సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీ అయిత రాంచందర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు రెంటాల గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

















హసన్‌పర్తి : మహిళా సమాజానికి అక్షరదారిని చూపిన మహనీయురాలు సావిత్రిబాయిపూలే సీపీఎం మండల కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు అన్నారు. మండల కేంద్రంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మైలా అక్షర దారిని చూపిన తల్లి సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పుల్ల అశోక్, మంద సుచందర్, భూ పోరాట కమిటీ సభ్యులు కవిత, లతా, మౌనిక, శివ, రమేష్, రామ, వనజ, చంద్రశేఖర్, సుస్మిత, మొగిలి, సమ్మక్క, అనిఫా, సురేష్, బాబు, శ్రీధర్, సురేందర్, వెంకటేశ్వర్లు, కుమారస్వామి, స్వామి తదితరులు పాల్గొన్నారు. జాతి విముక్తి కోసం పోరాడిన వీరవనిత సావిత్రిబాయి పూలే అని డివైఎఫ్‌వై మండల కన్వీనర్ మంద సుచెందర్ అన్నారు. మండల కేంద్రంలో డివైఎఫ్‌వై సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. స్త్రీ జాతి విముక్తి కోసం అహర్నిశలు తపన పడ్డ గొప్ప సంఘ సంస్కర్త అని తొలి మహిళా ఉపాధ్యాయురాలు అని అన్నారు. నేటి యువతరం సావిత్రిబాయి పూలే స్మృతులను స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ నాయకులు గొల్లపెల్లి మౌనిక, లోకిని రమేష్, పోతరాజు కరుణ, గోల్కొండ శివకుమార్, దండి సురేష్, ఊకంటి రమణారెడ్డి, పల్లెపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు





జనగామ : మహిళా జ్ఞానోదయం కోసం వారిని సంఘటితం చేసి చైతన్యవంతులుగా తయారు చేసేందుకు మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పని చేసిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మంగళవారం జనగామలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా మంగళవారం ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఎస్‌రెడ్డి నగర్ కాలనీలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐద్వా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చీర రజిత మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గారి జీవితం నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి పొన్నాల ఉమా, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, ఉమా, మహిళా సంఘం నాయకురాలు వెన్నెల, కొన్నే శాంత, బిట్ల లక్ష్మి, దాసరి సారమ్మ, వేముల మౌనిక, సుంచు ప్రభావతి, తండసునీత, అన్నపూర్ణ, హేమలత, యాదలక్ష్మి, బొట్ల ఏలేంద్ర, శనగచెర్ల శిరీష, బీరు లావణ్య, విజయ, సౌందర్య భానుప్రియ సంధ్య చైతన్య పసులాది ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ....

పట్టణంలోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం పాల్గొని సావిత్రిబాయి పూలే గొప్పతనాన్ని కొనియాడారు.

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో...

డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సోషియల్ మీడియా ఇంచార్జి భాశపాక విష్ణు, చింతకింది సోమేష్, పంగ రాజేష్, పోత్కనూరి ఉపెంద్రచారి పాల్గొన్నారు.

తొర్రూరు : నిరంతరం మహిళాల అభ్యున్నతికి, మహిళలకు విద్య అందించాలనే లక్ష్యంతో పనిచేసిన చదువుల తల్లి మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దొనక దుర్గయ్య అన్నారు. మంగళవారం తొర్రూర్ మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే విగ్రహం వద్ద కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి 192వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ తొర్రూర్ మండల అధ్యక్షుడు పస్తం భాస్కర్, జిల్లా నాయకులు ఎండీ యాకుబ్, జమ్మల శ్రీను, మర్క సాంబయ్య, రవి, మంగళపల్లి యాకేందర్, సునీత తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : పూలే 192 వ జయంతి సందర్భంగా బీసీ జనసభ జిల్లా అధ్యక్షుడు చల్లా గోవర్ధన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పూలే దంపతుల విగ్రహాలకు పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడ రమేష్, సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, రైతు బందు సమితి మండల అధ్యక్షుడు రేఖ ఉప్పలయ్య, బిఆర్ఎస్ నాయకులు తమ్మిశెట్టి వెంకటపతి రాజు, వీంబోయిన సంపత్, నందగిరి భద్రయ్య, తుడుం రాజేష్, పోతుల దిలీప్, మౌలాన, శ్రీకాంత్, వెంకన్న పాల్గొన్నారు.

మహిళా చైతన్య దీపిక పూలే: దేశగాని కృష్ణ

మండల కేంద్రంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 192 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు దేశగాని కృష్ణ, తెలంగాణ బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వినయ్ బాబు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మహిళ జిల్లా అధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి, తెలంగాణ ఉద్యమకారుడు గంధసిరి వేణు, టౌన్ అధ్యక్షులు మక్కల వీరన్న, గండు నరేష్, బి.సునీల్ తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గడ్ : మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే గారి జయంతి వేడుకలు స్వేరో స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకల్లో భాగంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఉపాధ్యాయురాలకు శాల్వాలు కప్పి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ జీడి అభిషేక్, మొకిలపెల్లి చక్రపాణి, వంగాల కుమార్, జీడి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : నెల్లుట్ల-పటేల్ గూడెం గ్రామంలో మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు జరిగాయి. పుల్ల రాజేశ్వరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సింగారపు రమేష్ పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు గోసంగి శంకరయ్య, కే. చిరంజీవి, రేణుక, సురేష్, భాస్కర్, నాగేష్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

గూడూర్ : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో సావిత్రిబాయి పూలే 192వ జయంతి ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భద్రాద్రి డెం జిల్లా ఈఈ బాంసిఫ్ జాతీయ నాయకులువబానోత్ బిమ్లా నాయక్.ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా గూడూరు మండల కేంద్రంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయురాలను సన్మానించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య వీరన్న, జిసిడిఓ విజయ కుమారి, కస్తూరిబా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వసంత, తీగల వేణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీర బిక్షపతి, గూడూరు బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేగ కాంతారావు, ఉపాధ్యాయులు ధర్మ సాంబయ్య, సోమ్లానాయక్, భూక్య సురేష్, రహీం పాషా, సురేష్ పాల్గొన్నారు.

డోర్నకల్ : మండలంలోని కస్తూరిబా గురుకుల విద్యాలయంలో మంగళవారం సావిత్రిబాయిపూలె జయంతి వేడుకలు టిఎస్ యూటీఎఫ్ డోర్నకల్ మండల శాఖ ఆధ్వర్యంలో కెజివిబిఎస్ఓ మున్ని అధ్యక్షతన భోజన విరామ సమయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో టిఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మంజుల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిట్ కమిటీ కన్వీనర్ జి.వివేక్,మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు అబ్దుల్ అజీజ్, శివ ప్రసాద్, కాసు మారెడ్డి, దేవేందర్,అమీనా,రేణుక, బుచ్చయ్య, మధు,సాహెబ్ అలీ, సీతారాములు, డేవిడ్, సోమనబొయిన శ్రీను పాల్గొన్నారు.

మరిపెడ : పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 192 వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలతో అయ్యా సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కాగితపు రాంబాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్యలు, తప్పట్ల విజయ్, పత్తిపాటి వినయ్ కుమార్, మట్టి మురళి, ధరావత్ వెంకన్న, మంద వెంకన్న, శ్రీనివాస్, చింత వెంకటేష్, తదితరులు ఉన్నారు.

చిన్నగూడూరు : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొమ్ము మల్లయ్య ప్రధానోపాధ్యాయులు రెహమాన్ మాట్లాడుతూ భారతదేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి మహిళలకు ఆదర్శంగా నిలిచారన్నారు. అదేవిధంగా జయ్యారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిపారు. ఉపాధ్యాయులు విజయరాజ్, సత్యం, సురేష్, సతీష్, శ్రీనివాస్ రెడ్డి, రేణుకా దేవి, పుష్పలీల, సోనీ, సతీష్ పాల్గొన్నారు.

గార్ల : అనేక ఆటంకాలను ఎదుర్కొని మహిళలకు చదువుతోనే జ్ఞానం వస్తుందని భావించి చదువులు చెప్పిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సావిత్రి బాయిపూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు బి.నాగేశ్వరరావు, కె.శ్రీనివాస్,కష్ణ గౌడ్ తదితరులు ఉన్నారు.

ఐద్వా అధ్వర్యంలో...

సావిత్రి బాయిపూలే జయంతి ఉత్సవాలను స్థానిక మంగపతిరావు భవనంలో ఐద్వా అధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయ్ పూలే చిత్రపటానికి జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు మల్లెల నాగమణి ,అలవాల సత్యవతి, నాయకులు సిహెచ్.మౌనిక, టి.రమా,వివిధ సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంఘం అధ్వర్యంలో...

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను మండల కేంద్రంలోని మండల కేంద్రంలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు భూక్య హరి, మాళోత్ శాంతి కుమార్,శ్రీనివాస్, ఫూల్ సింగ్,రాంబాబు, రవి ఉన్నారు.

పాఠశాలలు, జూనియర్ కళాశాలలో...

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా బాలికల ఉన్నత పాఠశాలలో 7 వ తరగతి విద్యార్థిని కె.రష్మిత సావిత్రి బాయిపూలే వేషధారణ పలువురు విద్యార్థులను విశేషంగా ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌యం వి.పుష్పా కుమారి, ఉపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.గోవిందరావు, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

పెద్దవంగర : మహిళల హక్కులే మానవ హక్కులుగా నినాదించిన సావిత్రిబాయి పూలే గొప్ప సామాజిక చైతన్య మూర్తి అని బహుజన వారియర్స్ నాయకులు రాంపాక కిరణ్, యసారపు ప్రవీణ్, ఎర్ర రవి, పానుగోత్ బాలాజీ నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి బహుజన నాయకులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండలంలోని మహిళా ఉపాధ్యాయులను శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ డీఈఓ చిలుక మల్లేష్, నోడల్ హెచ్ఎం అల్లందాసు బిక్షపతి, ఎస్ఎంసీ చైర్మన్ అంజయ్య, హెచ్ఎం విజయ్ కుమార్, ఉపాధ్యాయులు చిక్కాల సతీష్, వెంకన్న, ఐలయ్య, గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి, అనిల్, కేజీబీవీ ఎస్ఓ స్రవంతి, కళ్యాణి, సునీత, రాణి, సువర్ణ, దివ్య పాల్గొన్నారు.

స్టేషన్ ఘనపూర్ : మహిళా విద్యా ప్రధాత సావిత్రిబాయి పూలే అని జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి కొనియాడారు. పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ అక్షరాభ్యాస దినోత్సవ సందర్భంగా విద్యాజ్యోతి కళాశాలలో జయంతి వేడుకలు ప్రిన్సిపాల్ వైథామస్ కిరణ్, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అజామొయినుద్దీన్ అధ్యక్షతన, బీఆర్ఎస్వీ నియోజక వర్గ ఇంచార్జీ లకావత్ చిరంజీవి, మండల అధ్యక్షుడు బొంకూరి మహేష్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ కూతురు అభినయశ్రీకి అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కందుల రేఖ, ఎంపిటిసి గన్ను నర్సింహులు, ఎమ్మార్సి గిరి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఇంచార్జీ తాటికాయల యాదగిరి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : పుట్టినరోజు సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు అతిథి భోజనం అందించడం అభినందనీయమని విసునూరు ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెనుగొండ సోమన్న అన్నారు. మండలంలోని విసునూరు ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న బిఆర్ఎస్ గ్రామ కార్యదర్శి బేజాడి సురేష్ వినోద దంపతుల కుమారుడు యశ్వంత్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు ఉపాధ్యాయులకు భోజనాన్ని అందించారు. పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులు కే. మాధురి, డి. కవిత, టీ. హేమలత, మమతలతో పాటు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న మహిళ మహిళ ఉపాధ్యాయలను శాలువాతో ఘనంగా సన్మానించారు.

పూలే జయంతి సందర్భంగా మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పోలాస సోమయ్య, వైస్ చైర్మన్ నాగరాజు, ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.













ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా 'నవతెలంగాణ'

పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రజలకు ప్రభుత్వానికి వారధికా నవతెలంగాణ దినపత్రిక పనిచేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.కార్మికులు కర్షకులు ప్రజల పత్రిక నవతెలంగాణ దినపత్రిక క్యాలెండర్ ను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మంగళవారం హైదరాబాదులో గల తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికి తీయడంలో పత్రికల పాత్ర కీలకమన్నారు. ప్రజలు, కార్మిక కర్షకుల పక్షపాతిగా నవతెలంగాణ పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు కృషి చేయాలని తెలిపారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ కార్మిక కర్షకుల పత్రికగా నవతెలంగాణ వెన్నంటి ఉండడం అభినందనీయమన్నారు. అన్యాయాలను ఎదిరిస్తూ, నిజాలను వెలికితీస్తూ, ప్రజలను చైతన్యం చేసేందుకు నవతెలంగాణ కషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మాటూరి యాకయ్య, జనగామ జిల్లా నవ తెలంగాణ స్టాఫర్ పోతారం భాస్కర్, ఏడివిటీ జిల్లా ఇన్చార్జి మాలోతు రాజు నాయక్, ఉప సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మారుజోడు సంతోష్, శాతాపురం 8వ వార్డు సభ్యులు ఐలేని యాకం రెడ్డి, బిల్డర్ ఐలేని సుధాకర్ రెడ్డి, గుగులోతు రమేష్ నాయక్, పాలకుర్తి, దేవరుప్పుల నవతెలంగాణ జర్నలిస్టులు గుగులోతు దేవోజీ, మర్రిపెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఎర్రబెల్లి



బిఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు, కేయూ జేఏసీ వైస్ చైర్మన్ డాక్టర్ మేడారపు సుధాకర్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు సేవా కార్యక్రమాలకు స్ఫూర్తి కావాలని సూచించారు. అంతకు ముందు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మాటూరి యాకయ్య, ఉపసర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు మారుజోడు సంతోష్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్‌లు పుష్పగుచ్ఛాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నియంత పాలనకు రోజులు దగ్గరపడ్డాయి

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చేపూరి వినోద్ కుమార్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

రాష్ట్రంలో కేసీఆర్ నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయని, 2023లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చేపూరి వినోద్ కుమార్ అన్నారు.మంగళవారం నియోజక వర్గ కేంద్రంలో డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టి, అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ సర్కార్ పాలనలో సబండ వర్గాలు అనేక గోసలు పడుతున్నారని, చేసిన పనులకు బిల్లులు మంజూరు చేయక అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. సర్పంచుల నిధుల్ని ఫోర్జరీ చేసి, నిధుల్ని దారిమళ్లించి రూ 35వేల కోట్లు కాజేశారని ఆరోపించారు.అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రజలకు కాపలా కుక్కలా ఉంటానని నమ్మబలికి, గద్దెనెక్కిన కేసీఆర్ భజన కుక్కలా మారాడని, సర్పంచుల నిధులు కాజేసిన కేసీఆర్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈకార్యక్రమంలో జీడి రాంచందర్, చేపూరి ప్రభాకర్, మారపాక వెంకటస్వామి, జీడి స్వామి, ఐలపాక సుదర్శనం, సన్నీ, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో పల్లెల్లో వెలుగులు

జెడ్పీ చైర్మన్, జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని పల్లెలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని, వెలుగులతో విరాజిల్లుతున్నాయని జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి అన్నారు. మంగళవారం చిల్పూర్ మండలంలోని తీగల తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడి వీధి దీపాలు సర్పంచ్ మాలోత్ లక్ష్మి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు అందరికీ కనిపిస్తున్నాయన్నారు. ప్రత్యేక రాష్ట్రం రావాలనే తపనతో నాడు ప్రాణాలు పణంగా పెట్టి కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించారని కొనియాడారు. అంతేగాక వ్యవసాయ రంగానికి 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నారని అన్నారు. నీటి సమస్యలు తీర్చిన గొప్ప పథకం మిషన్ భగీరథ అని కొనియాడారు. దేశంలో ఇంటింటికీ తాగునీటిని అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మామిడాల లింగారెడ్డి, ఎంపీఓ మధుసూదన్, మండల రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, బత్తుల సూర్యనారాయణ, మల్లయ్య, రంగు రవి, ఎడ్ల శ్రీను, రాజేష్, గంగారాపు రాజు, ప్రమోద్, డీఈ మహేందర్ రెడ్డి, కార్యదర్శి హైమ, తదితరులు పాల్గొన్నారు.

టార్పలిన్ స్టాక్ తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-జనగామ

మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలోకొత్తగా కొనుగులు చేసిన టార్పలిన్‌ల నాణ్యత ప్రమాణాలనుమంగళ వారం జనగామ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెటింగ్ జిల్లాకమిటి కన్వీనర్ నాగేశ్వర శర్మ ను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో కమిటి కన్వినర్ నాగేశ్వర శర్మ సభ్యులు డిఆర్ఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. రాంరెడ్డి, డిఎఓ వినోద్ కుమార్, డిసిఎస్ఓ ఎం. రోజా రాణి, డిఎంసివిల్ సప్లై సంధ్యారాణి, మార్కెట్ కమిటీ కార్యదర్శి జీవన్ కుమార్, తదితులున్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు దళిత రైతుల ఫిర్యాదు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని కళ్లెం గ్రామంలో దళితులు భూముల విషయం పై మంగళ వారం ఎస్సీ ఎస్టీ కమిషన్‌ను కలిసి పిర్యాదు చేశారు. కళ్ళెం గ్రామానికి చెందిన %ూజ% మాదిగ కులస్తులమైన మాకు, ఎండోమెంట్‌కు మధ్యన కోర్ట్ ఆఫ్ జాయింట్ కలెక్టర్ జనగామ వద్ద కేసు నడుస్తున్నప్పటికి మాపై దౌర్జన్యం చేస్తూ మాకు సంబంధించిన భూమిని కాజేయాలని చూస్తున్న మాణిక్యపురం గ్రామ సర్పంచ్ భర్త (కురుమ కులంనకు చెందిన) చౌదరపల్లి పూర్ణచందర్ పై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ న్యాయంగా ఆరుగురుకి దక్కాల్సిన భూమికి పట్టా పాసు పుస్తకాలు ఇప్పించాలన్నారు. మా కళ్లెం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 587, 588, 589, 590, 591 సర్వే నెంబర్లు గల భూమిలో సుమారు 10.24 గుంటల భూమిని గత 40 సంవత్సరాలకు పైగా పై పేర్లు గల మేము సాగు చేసుకుంటూ గత 22 సంవత్సరాల నుండి కాస్తు కాలంలో కూడా ఉంటూ పంట పండించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాము. (అప్పట్లో మావోయిస్టులు జండాలు కూడా పాతారు) అప్పటి నుండి ఈరోజు వరకు మేమే సాగు చేసుకుంటూ గడుపుతున్నాము. అయితే గత సంవత్సరం నుండి ప్రక్క గ్రామమైన మాణిక్యపురం గ్రామానికి చెందిన సర్పంచ్ గారి భర్త అయిన (కురుమ కులం చెందిన) చౌదరపల్లి పూర్ణచందర్ ఈ భూమిలో మాకు వాటా ఉందని, మీరు సగం మేము సగం దున్నుకోవలని మమ్మల్ని బెదిరించడమే కాకుండా వారి గ్రామానికి చెందిన వాళ్ళను మాపై ఉసిగొల్పుతూ కొంచం కొంచంగా ఆ భూమిని కాజేసే ప్రయత్నం చేస్తున్నాడు. గతంలో అదే భూమిలో పల్లె ప్రకతివనం, క్రీడా మైదానం ఏర్పాటు చేయడానికి ఎలాంటి ఆధారంలేని మాణిక్యపురం గ్రామ పంచాయతీకి పరోక్షంగా సహకరించే ప్రయత్నం కూడా చేయడం జరిగింది. ఈ భూమికి సంబంధించి పాసు పుస్తకాలు జారీ చేయడానికై గతంలో జనగామ జిల్లా ఆర్డీవో, 2010వ సంవత్సరంలో ఈ భూమికి సంబంధించిన ఆధారాలు మమ్మల్ని తీసుకొని రమ్మని నోటీసులు కూడా పంపించడం జరిగింది. మాకు ఈ విషయం పూర్తిగా తెలియక మా దగ్గర ఆధారాలు ఉన్నప్పటికీనీ మేము సకాలంలో ఆధారాలు సమర్పించలేక పోయాము.



క్రీడలతో ప్రత్యేక గుర్తింపు : ఎస్సై

నవతెలంగాణ-పెద్దవంగర

క్రీడలతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఎస్సై ఎస్కే రియాజ్ పాషా అన్నారు. మంగళవారం చిట్యాలలో మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎండీ రహీం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను ఎస్సై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రీడలతో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడలతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో గుర్తింపు వస్తుందన్నారు. క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగినప్పుడే గెలుపు సాధ్యపడుతుందని తెలిపారు. క్రీడాకారులు గెలుపు ఓటమలును సమానంగా తీసుకోవాలని, గెలిచిన వారు మరింతగా రాణించడానికి,ఓడినవారు గెలుపుకోసం కషిచేయాలని సూచించారు. క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ప్రశాంతత లభిస్తాయన్నారు. కార్యక్రమంలోనారబోయిన రాంచరణ్, గుంటుక హరీష్, దేశెట్టి వెంకటేష్, పాలవెల్లి సోమేశ్వర్, ఎండీ దిలీప్, పాలవెల్లి నరేష్, ఎండీ రియాజ్, ఎండీ పిట్టల తరుణ్ పాల్గొన్నారు.

కార్మికుల సంఘర్ష యాత్ర జయప్రదం చేయండి

నవతెలంగాణ-జనగామ

తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రవాణా రంగ కార్మికుల సంఘర్స్ యాత్రను జయప్రదం చేయాలని తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ)జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు విజేందర్ పిలుపునిచ్చారు. మంగళవారం జనగామ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద రవాణా రంగ కార్మికుల సంఘర్స్ యాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సంక్షేమ బోర్డు సాధన కై, ఆర్.టి.సి పరిరక్షణ కై రవాణారంగ కార్మికుల సంఘర్ష యాత్రను జనవరి 3 న ఖమ్మంలో ప్రారంభమై జనవరి 8న జనగామ జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని ఈ సందర్భంగా జనవరి 8న జనగామ చౌరస్తాలో జరిగే సభను రవాణా రంగ కార్మికులు జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-పెద్దవంగర

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) 2023 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని నోడల్ ప్రధానోపాధ్యాయుడు అల్లందాసు బిక్షపతి ఆవిష్కరించారు. మంగళవారం స్థానిక విద్యా వనరుల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు సోమరపు ఐలయ్య మాట్లాడారు. ఈ సంవత్సరంలో విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కావాలని ఆకాంక్షించారు. పెండింగ్ లో ఉన్న డీఏ, పీఆర్సీ ఏరియర్స్ ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దరావత్ దేవేందర్ నాయక్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రాజలింగం, యాకన్న, మురళి, శిరీష, లావణ్య పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం : మారపాక రవి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని భారత రాష్ట్ర సమితి పార్టీ నియోజక వర్గ ప్రోగ్రాం ఇంచార్జి మారపాక రవి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య ఆదేశానుసారం మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన మంగళవారం మండలంలోని నమిలిగొండ గ్రామంలో క్లస్టర్ ఇంఛార్జీలు ఎంపిపి కందుల రేఖా గట్టయ్య అక్కనపల్లి బాలరాజు, గట్టు రమేష్, పెద్దపూండ్ర స్వాతి శ్రీనివాస్ రెడ్డి, మోటం ప్రభాకర్, గ్రామశాఖ అధ్యక్షుడు కోల హరిక్రిష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి, పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ పార్టీకి, ప్రజలకు వారధులుగా ఉండి, కేసీఆర్ పాలనలో ప్రజలకు అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అమలు తీరు, అభివృద్ధి పనులు గూర్చి గ్రామస్థాయిలో ప్రతీ ఒక్కరికీ వివరించే బాధ్యత గ్రామ, గ్రామాన 200మందికి ఒక్కరిగా నియమించిన క్లస్టర్ ఇంచార్జీలపై ఉందన్నారు. పార్టీ బలోపేతానికి కషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ డ్యాగల ఉప్పలస్వామి, ఉపసర్పంచ్ రామచంద్రం, వార్డు సభ్యులు, నాయకులు గాదె రాజు, ప్రణయ్, సాయిలు, కుమార్, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బచ్చన్నపేట

పిఆర్‌టియుటిఎస్ బచ్చన్నపేట మండల శాఖ ఆధ్వర్యములో స్థానిక విద్య వనరుల కేంద్రం బచ్చన్నపేటలో మండల ఇంచార్జి తహశీల్దార్ శ్రీ దేవి సింగ్, మండల నోడల్ అధికారి డివిఎల్ఎన్ మూర్తి, ఆర్ఐ భగత్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్స్‌టి.ముత్తయ్య, ఎస్.వేణులు నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డి మందు, పురుగు మందులు అమ్మరాదు : ఎస్సై సతీష్

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణంలోని ఎరువుల దుకాణాలలో గడ్డి మందు, పురుగుల మందులు ఇష్టం వచ్చినట్లు అమ్మ రాదని ఎస్ఐ సతీష్ అన్నారు. తొర్రూరు ప్రాంతంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఘటనలు జరిగిన నేపథ్యంలో మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎరువుల వ్యాపారస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ గడ్డి మందు, పురుగుల మందు కొనడానికి ఎరువుల దుకాణాలకు వచ్చిన వ్యక్తుల వివరాలను నమోదు చేయాలని తెలిపారు. వారి మానసిక పరిస్థితి, వచ్చిన వ్యక్తి పరిస్థితిని వ్యాపారులు పరిశీలించాలని,అనుమానాస్పదంగా ఉంటే మందులు అమ్మ కూడదని తెలిపారు. ఈ సమావేశంలో ఫర్టిలైజర్స్ షాప్ ఓనర్స్ చీదర మహేష్, గోపారపు చంద్రమౌళి, కందగట్ల వెంకటేశ్వర్లు, తమ్మి ఉపేందర్ పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మన్ పదవి విరమణ వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ టు చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టి పదవి విరమణ పొందిన మర్రి నారాయణరావు వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీరామ్ వెంకటేశ్వర్లు, వ్యాపారస్తులు ఓలం రాజు, మురళి, కష్ణుడు, ప్రభు కిరణ్, శ్రీరాం కిరణ్, రైతు, టిఆర్ఎస్ నాయకులు కృష్ణ కేసముద్రం పసుపు బోర్డు చైర్మన్ నీలం దుర్గేష్, సంకేపల్లి శ్రీనివాస్ రెడ్డి, తోట నాగయ్య, దడువాయి సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, కార్మిక నాయకుల నాయకులు కంచ వెంకన్న, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే హరిప్రియ

నవతెలంగాణ-గార్ల

మండలంలోని పుల్లూరు పంచాయితీ బోర్రసక్రుకు చెందిన మాలోతు గోప్య మర్రిగూడెం గ్రామానికి చెందిన అజ్మీరలాల్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా బాధిత కుటుంబాలను ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా మంగళవారం పరామర్శించారు. భాధిత కుటుంబాలను పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, పానుగంటి రాధాకష్ణ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు శీలంశెట్టి రమేష్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు భూక్య మోతిలాల్, పుల్లూరు,మర్రిగూడెం సర్పంచ్ లు మాలోత్ జ్యోతి శంకర్,భూక్య బుజ్జి, కో-ఆప్షన్ సభ్యులు ఎండి ఖదీర్, సర్పంచ్ లు రత్నావత్ శంకర్,సక్రు,మర్రిగూడెం ఆలయ కమిటీ చైర్మన్ బానోత్ అమర్ చంద్,నాయకులు బి.మురళీ, యం.బన్సీలాల్, వి.వెంకటేశ్వర్లు ఉన్నారు.